రామప్ప దేవాలయం ను సందర్శించిన

## అమెరికా కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్




# సూర్య



www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 28 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 20


# తీర్పు... ఇచ్చేశారు







ఉమ్మడి జిల్లా లో ముగిసిన

ఉపాధ్యాయుల ఓట్ల పండుగ

ఉత్సాహంగా పాల్గొన్న ఉపాధ్యాయులు

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్లు, సిపి, ఎస్పీలు

పోలింగ్ ప్రశాంతం... ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: ఉమ్మడి జిల్లాలో ఉపాధ్యాయుల ఓట్ల పండగ ముగిసింది. ఉమ్మడి జిల్లాలోని ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయు ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. గురువారం ఎన్నికను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా యంత్రాంగం బుధ వారం మధ్యాహ్నం వరకే

---

ప్రశాంతంగా ముగిసిన

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు..

కేంద్రాలను పర్యవేక్షించిన

కలెక్టర్ దివాకర టిఎస్



2 లో

---



2 లో

ప్రశాంతంగా ముగిసిన

ఎమ్మెల్సీ పోలింగ్

మహబూబాబాద్ జిల్లా లో

94:97% ఓటింగ్ నమోదు

---

ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ

ఎమ్మెల్సీ ఎన్నికలు

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



5 లో

---



ప్రశాంతంగా ఎమ్మెల్సీ

ఎన్నికల పోలింగ్

పోలింగ్ సరళిని పరిశీలించిన

జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

8 లో

---

జనగామ జిల్లాలో ప్రశాంతంగా

ముగిసిన పోలింగ్

94.31 శాతం పోలింగ్ నమోదు

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్

రిజ్వాన్ బాషా షేక్



8 లో

---

మల్లంపల్లి- బొల్లోనిపల్లి మధ్య

## ఘోర రోడ్డు ప్రమాదం..

బైక్ ను ఢీకొట్టిన లారీ

భార్యాభర్తలు స్పాట్ డెత్



7 లో

---



## నేటి నుండి వరంగల్ నిట్‌లో

# స్ప్రింగ్ స్ప్రీ2025 వేడుకలు

దక్షిణ భారత దేశంలో అతి పెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు

ముఖ్య అతిథిగా పద్మశ్రీ డాక్టర్ కె. బ్రహ్మానందం హాజరు

ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2 వరకు కార్యక్రమాలు

8 లో

---

# భర్త హత్యకు

# భార్యే సూత్రాదరి

ప్రియుడు తో కలిసి పక్కా ప్లాన్ చేసిన భార్య

డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యాయత్నం

కేసు ఛేదించిన పోలీసులు

2 లో





# తీర్పు.... ఇచ్చేశారు

మొదటి పేజీ తరువాయి..

పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఉదయం 8 గంటల కు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటల సమయంలో ముగిసింది. పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం పోలీస్ బందోబస్తు మధ్య బ్యాలెట్ బాక్సులు తరలించారు. పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికార యంత్రాంగం , పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

**ఈవీఎంలో భవితవ్యం....**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం ముగియడం తో అందరి దృష్టి ఫలితాల పై పడింది. ఈవీఎం లలో ఎమ్మెల్సీ అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తమైంది.. ఫలితాల పై అభ్యర్థులతో పాటు ఓటర్లలో కూడా ఉత్కంఠ నెలకొంది. గెలుపు ఎవరిని వర్తిస్తుందో అంచనాలపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చలు సాగుతున్నాయి. పోలింగ్ ముగియడంతో ఉమ్మడి జిల్లాలో ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాల పైనే చర్చ జరుగుతోంది. అభ్యర్థులు పోలింగ్ సరళిని విశ్లేషించుకునే పనిలో నిమగ్నమయ్యారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓట్ల లెక్కలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. ఓటింగ్ శాతం అనూహ్యంగా పెరగటంతో ఫలితాలు ఎలా ఉంటాయోనని అభ్యర్థులలో టెన్షన్ నెలకొంది.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**మహబూబాబాద్ జిల్లా లో 94:97% ఓటింగ్ నమోదు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి27, మెజర్ న్యూస్ (సూర్య): నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్



ఏర్పాటు చేసి ఏఆర్వో ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని నిత్యం పర్యవేక్షించారు. మహబూబాబాద్ జిల్లాలో 94:97% ఓటింగ్ నమోదయింది. మొత్తం 1663 మంది ఓటర్లు ఉండగా 1571 మంది తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.ఉదయం ఓటింగ్ మందకోడిగా సాగి చివరి చివరి గంటల్లో పుంజుకుంది.వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సరళిని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,జిల్లా ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి పరిశీలించారు.అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. 144 సెక్షన్ను అమలు చేశారు. మండలాల్లో పోలింగ్ కేంద్రాలను ఆయా మండలాల తాహసీల్దార్లు, ఆర్డీవోలు పర్యవేక్షిస్తున్నారు. బ్యాలెట్ బాక్స్ లను నల్లగొండ కు తరలిస్తున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**కేంద్రాలను పర్యవేక్షించిన కలెక్టర్ దివాకర టీఎస్**




ములుగు రూరల్, ఫిబ్రవరి 27 ( మేజర్ న్యూస్ సూర్య) : వరంగల్-ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ములుగు జిల్లా వ్యాప్తంగా 92.83శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి, కలెక్టర్ దివాకర టీఎస్ వెల్లడించారు. గురువారం జరిగిన పోలింగ్ ప్రక్రియలో జిల్లాలో 9పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉపాధ్యాయులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. కేంద్రాల వద్ద పోలీసు శాఖ 144సెక్షన్ అమలు చయగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుండా భద్రతా ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 628మందికి గాను 583మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ములుగులోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా సీసీ కమాండ్ కంట్రోల్ ద్వారా ఎన్నికల సరళిని అదనపు కలెక్టర్ సీహెచ్.మహేదర్ జీ, ఆర్డీవో వెంకటేష్ లతో కలిసి కలెక్టర్ పర్యవేక్షించారు. బండారుపల్లి రోడ్డులో పోలింగ్ కేంద్రానికి 100మీటర్ల దూరంలో ఎమ్మెల్సీ అభ్యర్థులకు సంబంధించిన మద్ధతుదారులు టెంట్లు వేసుకొని పోలింగ్ చిట్టీలు, నెంబర్లను ఓటర్లకు తెలియజేశారు. ములుగుల ఎస్పీ వెంకటేశ్వర్ రావు భద్రతా చర్యలను పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని ఆఫీసర్లకు సూచించారు. ఏజెన్సీ ప్రాంతం నుంచి భారీ బందోబస్తు నడుమ జిల్లా కేంద్రానికి బాక్సులను తరలించారు. కాగా, గురువారం జరిగిన పోలింగ్ లో ములుగు మండలంలో 193 ఓట్లకుగాను 180మంది, వెంకటాపూర్ లో 40మందికి గాను 35, గోవిందరావుపేట్ లో 108మందికి గాను 102, తాడ్వాయిలో 65ఓట్లకు గాను 58, ఏటూరునాగారంలో 46కు గాను 44, కన్నాయిగూడెంలో 19ఓట్లకు గాను 18, మంగపేటలో 95ఓట్లకు గాను 88, వాజేడులో 33ఓట్లకు గాను 31, వెంకటాపురంలో 29ఓట్లకు గాను 27ఓట్లు నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ దివాకర తెలిపారు.

# భర్త హత్య కు భార్యే సూత్రాదరి


**ప్రియుడు తో కలిసి పక్కా ప్లాన్ చేసిన భార్య**

**డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యాయత్నం కేసు ఛేదించిన పోలీసులు**



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి27 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ లో డాక్టర్ సుమంత్ రెడ్డి పై హత్యాయత్నం కేసును మిల్స్ కాలనీ పోలీసులు ఛేదించారు. భర్త హత్య కు భార్యే ప్రధాన సూత్రధారి అని తేల్చారు.అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్త ను ప్రియుడు తో కలిసి చంపాలని పథకం ప్రకారం ప్లాన్ వేసినట్లు నిర్ధారించారు.నిందితులైన గాదె ఫ్లోరా మరియా (వరంగల్) ,ఆమె ప్రియుడు ఏర్రోళ్ళ శామ్యూల్ (సంగారెడ్డి), వారికి సహకరిం చిన ఏఆర్ కానిస్టేబుల్ మంచుకురి రాజ్ కుమార్ (సంగారెడ్డి)ని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యాయత్నం కు సంబంధించిన వివరాలను,నిందుతులను వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ మీడియా ముందు ప్రవేశ పెట్టి వివరాలు వెల్లడించారు.వరంగల్ కు చెందిన డాక్టర్ సుమంత్ రెడ్డికి ఫ్లోరా మరియాతో 2016 సంవత్సరంలో ప్రేమ వివాహం జరిగింది. 2018లో సంగారెడ్డి లో సుమంత్ రెడ్డి బంధువుల విద్యాసంస్థలు ఉండగా వాటిని చూసుకోవడం కోసం అతని భార్య ఫ్లోరా మరియా, డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డికి షిఫ్ట్ అయ్యారు.అక్కడ డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డి పిహెచ్ సి లో కాంట్రాక్టు పద్ధతిన మెడికల్ ఆఫీసర్ గా పని చేస్తుండగా ,తన భార్య ఫ్లోరా మరియా స్కూల్లో టీచర్ గా పనిచేస్తుండేది. ఫ్లోరా బరువు తగ్గడానికి ఆమె సంగారెడ్డి లోని సిద్ధు జిమ్ సెంటర్ కి వెళ్తుండేది.జిమ్ సెంటర్లో కోచ్ గా పని చేస్తున్న ఏర్రోల్ల శామ్యూల్ పరిచయమయ్యాడు.ఆ పరిచయం కాస్త వారిద్దరి మధ్య అక్రమ సంబంధానికి దారితీసింది. ఈ విషయం డాక్టర్ సుమంత్ రెడ్డి కి తెలవగా భార్యా భర్తలకు గొడవలు జరిగేవి.ఇట్టి గొడవల కారణంగా డాక్టర్ సుమంత్ రెడ్డి అక్కడి నుండి తన ఫ్యామిలీని వరంగల్ కి మార్చారు. 2019 సంవత్సరంలో ఫ్లోరా మరియా లెక్చరర్ ఉద్యోగం పొంది జనగామ జిల్లాలోని పెంబర్తి సోషల్ వెల్ఫేర్ కాలేజీలో విధులు నిర్వహిస్తూ అక్కడే ఉండేవారు.తర్వాత కాలేజ్ వరంగల్ లోని రంగశాయి పేట్ కి మారడంతో డాక్టర్ సుమంత్ రెడ్డి వరంగల్లోని వాసవి కాలనీలో ఉంటూ కాజీపేటలో ప్రైవేట్ హాస్పిటల్ నడుపుకుంటూ ఉదయం వెళ్లి రాత్రి తన ఇంటికి వస్తుండేవాడు.ఫ్లోరా మరియా మాత్రం సంగారెడ్డిలో పరిచయమై వివాహేతర సంబంధం పెట్టుకున్న శామ్యూల్ తో తరచుగా ఫోన్లు మాట్లాడడం,వీడియో కాల్స్ మాట్లాడడం డాక్టర్ సుమంత్ రెడ్డి లేని సమయంలో సదరు శామ్యూల్ ని ఇంటికి పిలిపించుకొని అతడితో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తూ ఉండేది.ఇది తెలుసుకున్న డాక్టర్ సుమంత్ రెడ్డి ఆమెను చాలా సార్లు మందలించేవారు.ఈ విషయం లో వారిద్దరి మధ్య తరుచుగా గొడవలు జరుగుతుండేవి.దీంతో ఫ్లోరా మరియా, శామ్యూల్ లు డాక్టర్ సుమంత్ రెడ్డిని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. శామ్యూల్ ఈ విషయాన్ని స్నేహితుడైన ఏఆర్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ కు చెప్పాడు.డాక్టర్ సుమంత్ రెడ్డి హత్యకి సహకరిస్తే సంగారెడ్డిలో ఇంటిని నిర్మించి ఇస్తానని చెప్పగా దానికి సదరు హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమార్ ఒప్పుకొన్నాడు.15 రోజుల క్రితం లక్ష రూపాయలు ఫ్లోరా మరియా, శామ్యూల్ కి ట్రాన్స్ఫర్ చెయ్యగా అందులో నుండి ఖర్చులకు రూ. 50 వేల రూపాయలు శామ్యూల్ తీసుకోని, మిగిలిన 50 వేల రూపాయలు శామ్యూల్ ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ రాజ్ కుమారి కి ఇచ్చాడు. ఈనెల 20వ తేదీన మధ్యాహ్నం సంగారెడ్డిలో సుత్తిని కొనుగోలు చేసి రాజకుమార్ రాయల్ ఎన్ ఫీల్ మోటార్ సైకిల్ పై బయలుదేరి కాజీపేట కు వచ్చి ముందుగా వారు అనుకున్న ప్రకారం డాక్టర్ సుమంత్ రెడ్డిని హత్య చేసేందుకు సీసీ కెమెరాలు, జనసంచారం లేని చీకటి ప్రదేశాన్ని ఎంచుకొన్నారు. సుమంత్ రెడ్డి రాత్రి తన క్లినిక్ ముగించుకొని కారులో బట్టుపల్లి రోడ్డు నుండి రంగాశాయపేట వెళ్తున్న క్రమంలో వెనుక ఫాలో అయ్యి బట్టుపల్లి శివారులో డాక్టర్ సుమంత్ రెడ్డి కారును పక్కకు ఆపి శామ్యూల్,రాజ్కుమార్ విచక్షణారహితంగా కొట్టి, గాయపర్చారు. చనిపోయాడనుకొని భావించి అక్కడి నుండి వారు పారిపోయారు.డాక్టర్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఈ కేసును వరంగల్ ఏసీపీ నంది రామ్ ఆధ్వర్యంలో మిల్స్ కాలనీ సీఐ వెంకట్రత్నం దర్యాప్తు చేసి ప్రత్యక బృందాలుగా ఏర్పడి నిందితులను అరెస్ట్ చేశారు.నిందుతులైన గాదె ఫ్లోరా మరియా,ఎర్రోల్ల శామ్యూల్ (సంగారెడ్డి),వారికి సహకరించిన ఎఆర్ కానిస్టేబుల్ మంచుకురి రాజు కుమార్ (సంగారెడ్డి) లను అరెస్టు చేసి రిమాండ్ కు తరిలించినట్టు తెలిపారు.

# గణపేశ్వరునికి ఘనంగా మహా అన్నపూజ



గణపురం రూరల్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో బుధవారం లింగోద్భవ రుద్రాభిషేకం అనంతరం గురువారం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్న పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శివరాత్రి అనంతరం స్వామి వారికి మహా అన్న పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం ఉదయం గణపతి పూజ అనంతరం అర్చకులు గంగాధర్ వినయ్, నాగరాజు, విజయ్ కుమార్, శంకర్ లు మొదట రుద్రాభిషేకం అనంతరం మహా అన్న పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



గీసుకొండ ఫిబ్రవరి 27 (సూర్య): మండల కేంద్రానికి చెందిన సుంకరి నర్సిరెడ్డి అనే నిరుపేద వ్యక్తి ఇటీవల ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు.విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అమెరికాలో సైంటిస్ట్ గా పనిచేస్తున్న డా.పసునూటి కళ్యాణ్ పంపిన రూ.5వేల ఆర్థికసహాయాన్ని వీరగొని అనిల్ మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు స్థానికులు రామా కుమార స్వామి, ముల్క సత్యనారాయణ,యాదగిరి లక్ష్మణ్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి



రేగొండ,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ (సూర్య): ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని భాగిర్తిపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామానికి చెందిన సుంకరి రవి(59) ఈ నెల 26వ తేది బుదవారం ఉదయం నుండి కనబడడం లేదని వారి కుటుంబ సభ్యులు వివిధ ప్రాంతాలలో వెతకగా ఆచూకీ లభ్యం కాలేదు.రవి తన ఇంటి పక్కన ఉండే కర్నె సమ్మయ్య బావిలో నుండి రోజు వారి అవసరాల నిమిత్తం నీరు తీసుకెళ్ళేవారు. యధావిధిగా బుధవారం కూడా సుంకరి రవి బావి వద్దకు నీళ్ల తీసుకెళ్ళేందుకు రాగా ప్రమాదవశాత్తు కాలు జారీ బావిలో పడి మృతి చెందాడు. ఈ క్రమంలో కర్నె సమ్మయ్య బావిలో చూడగా మృతదేహం కనిపించింది.ఈ విషయమై రేగొండ పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని బయటికి తీసీ మృతుడు సుంకరి రవి అని నిర్ధారించారు.అనంతరం పోలీసులు మృతదేహాన్ని పరకాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి శవపంచనామా,పోస్టుమార్టం నిర్వహించి అంత్యక్రియల నిమిత్తం మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.మృతుని కుమారుడు రాకేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు.మృతునికి భార్య పుష్ప,కుమారుడు రాకేష్ ఉన్నారు.



## బాధిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు



మల్హర్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని నాచారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న చిదురాల పురుషోత్తంను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరమార్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఉప్పుల రాజు, ఉప్పుల శంకర్ ల కుటుంబాన్ని అలాగే వేముల సంతోష్ ల కుటుంబాలను పుట్ట మధుకర్ పరమార్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు గోనె శ్రీనివాస్ రావు, నాయకులు పుట్టపాక శ్రీనివాస్, వాల యాదగిరి రావు, కాసాని రామయ్య శీశైలం, సది, రాజేందర్, భాస్కర్, వెంకయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టేకుమట్లలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు




టేకుమట్ల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య : జయ శంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో మొట్టమొదటిసారిగా టేకుమట్ల నూతన మండలం ఏర్పడ్డ తర్వాత వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రశాంతంగా ముగిశాయని ఎన్నికల పర్యవేక్షణ అధికారి, తహసిల్దార్ కే విజయలక్ష్మి తెలిపారు. 14 మంది ఓటర్లు ఉండగా 14 మంది పూర్తి స్థాయిలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, ఆరుగురు మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి ఓటర్లు అందరూ సకాలంలో విచ్చేసి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, పోలింగ్ ముగిసే సమయానికి వందకు వంద శాతం అందరూ హాజరు అయినారని తెలిపారు. వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ భారీ బందోబస్తు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, రెవిన్యూ సిబ్బంది, పొన్నగంటి బాబు, బట్టల కుమారస్వామి, పోలింగ్ నిర్వహణ అధికారులు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్లం బాల కిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం



గీసుగొండ ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్ (సూర్య): శాయంపేట గ్రామానికి చెందిన సముద్రాల శ్రవణ్ ఇటీవల కోరుట్ల లో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.శ్రవణ్ పరిస్థితి తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి పంపిన రూ.20 వేల ఆర్థికసాయాన్ని అల్లం స్వప్న దేవి బాధిత కుటుంబానికి అందచేశారు.అదేవిధంగా మనుగొండ గ్రామానికి చెందిన కొల్లూరి హైమావతి ఆరోగ్య పరిస్థితి బాగాలేక హైదరాబాదులోని టీఎక్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నారు.వైద్య ఖర్చులకోసం 15 వేల రూపాయలు ఆమె కుటుంబానికి అందచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్లం మర్రెడ్డి, జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్,బొడిగె శోభన్ బాబు,కందికొండ రాజ్ కుమార్,సముద్రాల సతీష్,పోరండ్ల రాజు,చల్ల నాగరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాట్రపల్లి శివాలయంలో మహా అన్న ప్రసాదములు వితరణ



రాయపర్తి ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ సూర్య) : మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని గురువారం శివాలయంలో శివ భక్తుల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు బుధవారం రాత్రి జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలలో భక్తులంతా ఉపవాస దీక్షలు చేసి ఆలయంలోని శివపార్వతుల పురాణ కథలు వింటూ శివ నామస్మరణతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేసి అలరించారు ఆలయ అర్చకులు రామనారాయణ చార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణతో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులంతా కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి గురువారం తెల్లవారుజాము వరకు జాగారం ఉన్నారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు గురువారం ఉదయం శివలింగానికి మారేడు తులసి ఆకులతో పాటు ఆవు పాలు తేనెలతో అభిషేకాలు చేసి ఈశ్వరునికి ఇష్టమైన పిండివంటలు నైవేద్యాన్ని సమర్పించారు అనంతరం శివ భక్తుల సహాయ సహకారాలతో ఆలయ కమిటీ సభ్యులు ఉపవాస దీక్షలు చేసిన వారితోపాటు గ్రామస్తులందరికీ ఆలయ ప్రాంగణంలోని వంటలు ఏర్పాటు చేసి భక్తులకు మహా అన్న ప్రసాద వితరణను చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు దాతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రియాల్టర్ల అక్రమ వెంచర్ దందాకు అడ్డుకట్టపడేనా?

## అనుమతులు లేకుండానే వెంచర్ ఏర్పాటు
## వెంచర్ ఏర్పాటు కోసం ప్రభుత్వ భూమి నుండి అక్రమ మట్టి రవాణా
## చోద్యం చూస్తున్న మండల రెవెన్యూ అధికారులు





తొర్రూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గోపాలగిరి గ్రామంలో వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. వెంచర్ పేరిట సాగు భూములలో అక్రమ వెంచర్లు ఏర్పాటు, కొరకు ప్రభుత్వ భూమి నుండి,అక్రమంగా మట్టి తవ్వకాలు చేపట్టి, లే అవుట్లను అధికారుల అండదండలతో ఏర్పాటు చేస్తున్నారు. ఈ అంశంపై రెవెన్యూ అధికారులు కానీ పంచాయతీ అధికారి గాని చూచి చూడనట్టు ఉండడం చేర్చనీ అంశంగా మారింది. దాదాపు పది నుంచి 20 ట్రాక్టర్లుతో మట్టి తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ ఆ ప్రాంతానికి రాకపోవడం, పలు అనుమానాలకు తావిస్తోంది, దీనికి కారణం అధికారులకు ముడుపులు ముట్టాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. రియాల్టర్ల అక్రమ నయా రియల్ ఎస్టేట్ దందాకు అధికారుల ఉదాసీనతే కారణమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న అధికారులపై రియల్ ఎస్టేట్ వ్యాపారులపై జిల్లా కలెక్టర్ స్పందించి న్యాయ విచారణ చేపట్టి తగు చర్యలు చేపట్టాలని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**అక్రమ మట్టి తరలిస్తున్న రియాల్టర్లకు అనుమతులు ఉన్నాయా**

అక్రమంగా ప్రభుత్వ స్థలం నుండి మట్టిని తరలిస్తున్న రియాల్టర్లకు ఏమైనా అనుమతులు ఉన్నాయా అని తహశిల్దార్ శ్రీనివాసును,అడుగగా,లేవని చెప్పుకుంటూ తన దృష్టికి ఇప్పుడే వచ్చిందని చెప్పడం హాస్యాస్పదంగా మారింది. గత రెండు రోజుల నుండి అక్రమంగా మట్టి దందా రియాల్టర్లు చేస్తున్నారని ఆర్ ఐ కి తెలపడం జరిగిందని ఎందుకు ఈ దందాను ఆపలేకపోతున్నారని పత్రిక, ప్రతినిధి,ప్రశ్నించగా, మేము ఎన్నికల హడావుడిలో ఉన్నామంటూ సమాధానం దాటవేయడం విశేషం.

**అనుమతులు లేని అక్రమ మట్టి దందాపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటాం**

తొర్రూరు మండల తహశీల్దార్ శ్రీనివాస్ గోపల గిరి గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ వెంచర్ను ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమి నుండి మట్టిని తరలించినట్టుగా తనకు సమాచారం అందిందని ఈ అంశంపై న్యాయవిచరణ చేపట్టి, అక్రమంగా తరలించిన మట్టిని సీజ్ చేసి మట్టిని తరలించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు వెల్లడించారు.



# స్థానిక సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవాలని అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం హనుమకొండ లోని హరిత హోటల్ లో భారత ప్రభుత్వ యువజన, క్రీడల శాఖ, నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో తెలంగాణ- కేరళ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించేందుకు ఒక రాష్ట్రం మరొక రాష్ట్రానికి యువతను పంపించి ఆ రాష్ట్ర భాషా , సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళనంలో భాగంగా పరస్పర సంస్కృతి సాంప్రదాయ పద్ధతు లను తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఇక్కడి సంస్కృతి సాంప్రదాయాలను తెలుసుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని పేర్కొన్నారు. కేరళ యువత తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను, అదేవిధంగా స్థానిక చారిత్రక, సాంప్రదాయ, ఆచార వ్యవహారాలను క్షేత్రస్థాయిలో సందర్శించి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా కేరళ సంస్కృతి సంప్రదా యాలను గురించి ఇక్కడ యువత తెలుసు కోవాలన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఎన్నో యువజన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఇలాంటి కార్యక్రమాలతో పాటు







ఇంతకుముందు రోడ్డు భద్రత, విపత్తుల నిర్వహణ, తదితర ప్రాధాన్యత అంశాలపై యువజనుల కోసం విరివిగా కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైనప్పుడు యువత సమాజ సేవ చేసేందుకు వారిని ప్రోత్సహించేలా నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువత ద్వారా సమాజానికి విస్తృతమైన సేవలు అందాలన్నారు. తాను కూడా కేరళ రాష్ట్రాన్ని పలుమార్లు సందర్శించానని కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడి పట్టణ, గ్రామీణ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకోవాలని సూచించారు. కేరళ యువత సాంప్రదాయ దుస్తులను ధరించి ఆ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించేలా కనిపిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సుసంపన్నమైన సంస్కృతి సంప్రదాయాలను ఈ సందర్భంగా తెలుసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అంతర్ రాష్ట్ర యువజన సమ్మేళన కార్యక్రమంలో భాగంగా జిల్లాకు వచ్చిన కేరళ యువత గురువారం నుంచి ఐదు రోజుల పాటు (ఫిబ్రవరి 27 నుండి మార్చి 3 వరకూ) పల్లె పట్టణ, చారిత్రక ప్రదేశాలను సందర్శించి తెలుసుకుంటారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన కేరళ యువతకు డ్రెస్, టోపీలతో కూడిన కిట్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల గురించి నిపుణుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాజ్ కుమార్, ఇతర అధికారులతో పాటు నెహ్రూ యువ కేంద్ర ప్రతినిదులు, కేరళకు చెందిన 27 మంది యువతి యువకులు పాల్గొన్నారు.

# రామప్ప దేవాలయం ను సందర్శించిన అమెరికా కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్

వెంకటాపూర్/ ములుగు రూరల్, ,ఫిబ్రవరి 27 ( మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని గురువారం అమెరికా కౌన్సిల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ సందర్శించారు. వారిని ఆలయ అర్చకులు సాదరంగా ఆహ్వానించి రామలింగేశ్వర స్వామికి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం టూరిజం గైడ్ గోరంటాల విజయ్ కుమార్ రామప్ప శిల్ప సంపద చరిత్ర గురించి వివరించారు. ఆమె వెంట ఆర్డీవో వెంకటేష్, ఉమ్మడి వరంగల్ జిల్లా టూరిజం అధికారి శివాజీ, ఎస్సై సతీష్ , లోకేష్, చీరంజివి, శరత్, తదితరులు ఉన్నారు.







# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి.ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ పక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా, జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగిన ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించు కున్నారని కలెక్టర్ తెలిపారు.





# పార్కులలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టండి



## బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

## నగర పరిధిలోని పార్కులు, నర్సరీల పరిశీలన

వరంగల్ టౌన్, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: పార్కులలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. గురువారం వరంగల్ నగర పరిధిలోని ఎల్బీ నగర్ లో గల టెలికం పార్క్ ఎల్బీనగర్ పార్క్ తో పాటు క్రిస్టియన్ కాలనీలో బల్దియా నిర్వహిస్తున్న నర్సరీని కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవం తంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టెలికం పార్కులో పర్యటించిన కమిషనర్ పార్కులో పిల్లల ఆట వస్తువులను పునరుద్ధరించిన క్రమంలో స్థానికంగా ఉన్న పిల్లలతో మాట్లాడి చేపట్టిన ఏర్పాట్లను గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భం గా వారు చేసిన ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఎల్బీనగర్ పార్కులో పర్యటించే క్రమంలో వర్షాకాలం నేపథ్యంలో పార్కులో నీరు నిలుస్తున్నాయని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులకు సమస్యను



పరిష్కరించాలని ఆదేశించారు. క్రిస్టియన్ కాలనీలోని నర్సరీ లో పెంచుతున్న మొక్కలను కమిషనర్ హార్టికల్చర్ అధికారిను అడిగి తెలుసుకున్నారు.అనంతరం 20వ డివిజన్ లో కొనసాగుతున్న తిలక్ రోడ్ విస్తరణ పనులను కమిషనర్ పరిశీలించి నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, ఈఈ శ్రీనివాస్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రిన్సీ అనూహ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా పై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

## త్రాగునీరు, సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





జనగామ అర్బన్, ఫిబ్రవరి 27 ,మేజర్ న్యూస్ సూర్య:నీటి సరఫరా పై అధికారులు నిరంతరం పర్య వేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నీటిపారుదల శాఖ అధికారులతో నీటి వినియోగంపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సమీక్షించారు. రిజర్వాయర్ల లోని నీటిమట్టాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలన్నారు. నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు. సమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్.ఈ. సుధీర్, స్టేషన్ ఘన్పూర్ ఈ.ఈ. వినయ్ బాబు, జనగాం ఈ .ఈ. లు ప్రవీణ్, మంగీలాల్, హనుమకొండ ఈఈ సీతారాం తదితరులు పాల్గొన్నారు.




## కన్నాయిగూడెంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



కన్నాయిగూడెం, ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య )ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో మొట్టమొదటి సారిగా నిర్వహించిన వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికలు నిర్వహించినట్లు మండల ఎన్నికల అధికారి తహసీల్దార్ వేణు గోపాల్ తెలిపారు. 19మంది ఓటర్లు ఉండగా 18 మంది ఓటు హక్కు వినియోగించుకున్నట్లు తెలిపారు. అందులో 9మంది పురుషులు, 9మంది మహిళలు ఉన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి 94.78శాతం పోల్ అయినట్లు తెలిపారు. మండలంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కన్నాయిగూడెం ఎస్ఐ వెంకటేష్ పోలింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటు చేసారు

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు




రాయపర్తి, ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా 66 మంది ఓటర్లకు 60 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో సుమారు 47 మంది పురుషులు, 13 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికలలో తెలిపారు.పోలింగ్ కేంద్రాన్ని జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పరిశీలించారు.



# విద్యుత్ ఘాతంతో కాలిపోయిన ఇల్లు

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్ గడ్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలం కోనాయిచలం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు జోగు బాబు, రాజు ల ఇల్లు విద్యుత్ ఘాతంతో పూర్తిగా కాలిపోవడంతో విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం బాధిత ఇంటికి వెళ్లి దగ్ధం అయిన ఇంటిని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వెంటనే బాధితులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వెంటనే స్థానిక అధికారులకు మొదటి విడతలోనే ఇల్లు మంజూరు చేసి వారు ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జోగు బాబు, రాజు కుటుంబాలకు 1క్వింటా బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు మహిళలను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. వ్యవసాయ పనులు ఎలా జరుగుతున్నాయి.... ఉపాధి హామీ పనులకు వెళ్తున్నారా. రోజు ఎంత కూలీ వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూమి లేని వారు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని, అప్పుడే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాది 12వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని వివరించారు. అనంతరం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 30లక్షలు మంజూరు ఇస్తే ఇప్పటి వరకు పనులు చేయకుండా ఎం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే జూన్ నాటికీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా



రాయపర్తి, ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య): బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు ఐత రాకేష్ తండ్రి ఐత ఎల్లయ్య, బురహాన్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకులు పిట్టల సుధాకర్ తండ్రి పిట్టల సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధిత కుటుంబాలను మాజీ మంత్రి దయాకర్ రావు పరామర్శించి ఓదార్చారు వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబాలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రంగు కుమార్ గౌడ్, పూస మధు, ఎలమంచి శ్రీనివాసరెడ్డి, లేతకుల రంగారెడ్డి, గారె నర్సయ్య,ఐత రాౌచందర్,ఐత కుమార్, ముద్ర బోయిన సుధాకర్,చందు రాము యాదవ్,చందు సతీష్,ఐత రవి,జంపి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య విద్యార్థిని సన్మానించిన స్నేహితులు

గణపురం రూరల్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో బుధవారం వైద్య విద్యార్థి వేముల చరణ్ తేజ ను నియర్ అండ్ డియర్ ఫ్యామిలీ ఫ్రెండ్స్ ఘనంగా సన్మానించారు. భూపాలపల్లి మండలం గుర్రంపేట గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి వైద్యుడు వేముల స్వామి. రమ. కుమారుడు వేముల చరణ్ తేజ.2024 లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. కాగా నిజామాబాద్ లోని మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చదువుతున్నాడు. పాత మిత్రులైన తోటి వైద్య బృందం కుటుంబ సమేతంగా హాజరై చరణ్ తేజ ను బోకే ఇచ్చి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం ఆర్ఎంపి పి.ఎం.పి మండల అధ్యక్షుడు నడిగోటి రాములు. జిల్లా చైర్మన్ చాగర్తి లక్ష్మీనారాయణ. ఎథిక్స్ కమిటీ చైర్మన్ కూతురు రమణ జిల్లా కోశాధికారి దౌడు రమేష్ .జిల్లా ఉపాధ్యక్షులు దూలం కుమార్ గౌడ్. మండల కోశాధికారి ఎండి అజ్మత్. మండల ఉపాధ్యక్షులు ఒడపెల్లి భాస్కర్. కర్రు రఘు. సహాయ కార్యదర్శి ఐత శ్రీధర్. ధనంజయ. నగేష్. రాచర్ల రామకృష్ణ. కడారి మహేందర్. సంధ్య. తదితరులు పాల్గొన్నారు.

# మల్హార్ లో ప్రశాంతంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటింగ్

### 75.34 శాతం ఓటింగ్ నమోదు

మల్హార్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల పరదిలోని కొయ్యూరు గ్రామం లోని ఎమ్మార్సీ భవనంలోని పోలింగ్ కేంద్రం 497 లో గురువారం గ్రాడ్యుయేట్లు ప్రశాంతమైన వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8–00 గంటల నుండి సాయంత్రం 4–00 గంటల వరకు జరిగిన పోలింగ్ లో మొత్తం గ్రాడ్యుయేట్ ఓటర్స్ 584 ఉండగా పోలైన ఓట్లు 440 అందులో 297 పురుషులు కాగా స్త్రీలు 143 మంది గ్రాడ్యుయేట్లు ఓటు హక్కును వియోగించుకున్నారు. మొత్తం పోలింగ్ 75.34 శాతం పోలైనట్లు ఎన్నికల అధికారి శ్రీజ ఎన్నికల వివరాలను వెల్లడించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాల నిఘాతో పాటు కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ చేశారు. కాగ పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ విధించి బందోబస్తు నిర్వహించారు.



# శివరాత్రి పర్వదినం... పులకించిన భక్తజనం



గణపురం రూరల్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శివరాత్రి జాగరణ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలీ ప్రాంగణంలో కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం రాత్రి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి లు కోట గుళ్ళను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా ఆలయంలో కల్యాణోత్సవ క్రతువులను తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు, నిర్వహించారు. కళ్యాణ క్రతువులను అర్చకులు మఠం గంగాధర్, జూలపల్లి నాగరాజులు నిర్వహించగా కళ్యాణోత్సవ కార్యక్రమానికి లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు ఆలయ పోషకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి దంపతులు జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు పాల్గొన్నారు. కళ్యాణోత్సవ కార్యక్రమానంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి, విద్యార్థులు కళాకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాగరణ ఉత్సవాల్లో పాల్గొని మంచి ప్రతిభను కనపరిచారు. ముఖ్యంగా కూచిపూడి భరతనాట్యం బృందాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. కనివిని ఎరగని రీతిలో కోటగుళ్లలో శివరాత్రి జాగరణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిట్యాల సిఐ మల్లేష్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు.

**భక్త జనసంద్రంగా మారిన కోటగుళ్ల ప్రాంగణం**

**కోటగుళ్ళ లో ఘనంగా శివరాత్రి మహాజాగరణ**

**ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సిరికొండ**

**నేత్రపర్వంగా శివ కళ్యాణ మహోత్సవం**

**కళ్యాణ క్రతువులు నిర్వహించిన తాసిల్దార్ అంబటి రజిత సురేష్ దంపతులు**

**కళ్యాణోత్సవంలో పాల్గొన్న డాక్టర్ రాజేశ్వరప్రసాద్, నవీన్ కుమార్ దంపతులు**

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు**













## ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రశాంతం

### ఎన్నికల పోలింగ్ బూత్ అధికారి ఆకుల రవి




తొర్రూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు, ఫిబ్రవరి 27 కావడంతో తొర్రూర్ డివిజన్ కేంద్రంలో జెడ్పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బూత్ నెంబర్ 47 కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్స్, తొర్రూర్ మండల పరిధిలో 315 మంది ఉండగా అందులో పురుషులు ఉపాధ్యాయ ఓటర్లు 221, మహిళలు ఉపాధ్యాయినీలు 94 మంది ఉన్నారని ఎమ్మెల్సీ ఎన్నికల బూత్, అధికారి ఆకుల రవి అన్నారు, ఉదయం పోలింగ్ మొదలైన నుండి సాయంత్రం ముగింపు సమయం 4 గంటల వరకు, 308 పోల్ అయినట్లు తెలిపారు. పోల్ అయిన ఓట్లలో పురుషులవి 218 మహిళలు ఓట్లు 90 పోల్ కావడం జరిగిందని, ఆయన తెలిపారు. 7 ఓట్లు మాత్రమే పోల్ కాలేదని ఓటు హక్కును అందరూ సద్వినియోగం చేసుకోవడం జరిగిందని ఆయన పత్రికకు వివరాలు వెల్లడించారు.

## మల్లంపల్లి- బోల్లోనిపల్లి మధ్య ఘోర రోడ్డు ప్రమాదం

ములుగు రూరల్ , ఫిబ్రవరి 27 ( మేజర్ న్యూస్ సూర్య) : సుదూర ప్రాంతానికి వెళ్లి వ్యాపారం చేసుకొని తిరిగి సొంతూరుకు వస్తుంటే రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మృతిచెందిన సంఘటన గురువారం సాయంత్రం జరిగింది. ములుగు జిల్లా మల్లంపల్లి మండల శివారులోని బోల్లోనిపల్లి సమీపంలో లారీ బైక్ ను ఢీకొట్టిన సంఘటనలో వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేట కు చెందిన భార్యాభర్తలు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధరావుపేట గ్రామానికి చెందిన భార్య భర్తలు మహ్మద్ షాహీన్ (46), మహ్మద్ మహమూద్ (53) వృత్తిరిత్యా గ్రామాలు తిరుగుతూ రెడీమేడ్ డ్రెస్సులను అమ్ముకొని చిరువ్యాపారం చేసుకుంటారు. కొద్ది రోజుల క్రితం కొడుకు షబ్బీర్ తో కలిసి ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లి వ్యాపారం ముగించుకొని ఒక వాహనంపై కొడుకు మరో ఎక్సెల్ బైక్ పై భార్యాభర్తలు సొంతూరుకు వస్తున్నారు. మల్లంపల్లి శివారుకు







చేరుకోగానే నర్సంపేట నుంచి మల్లంపల్లి వైపు వస్తున్న లారీ టీఎస్ 05 యూఏ 9594 నెంబరుగల లారీ ఓవర్ టేక్ చేస్తూ దంపతులు ప్రయాణిస్తున్న బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్యభార్తలిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. కళ్లెదుటే తల్లిదండ్రులు మృతిచెందడంతో కొడుకు రోదన అందరినీ కలిచివేసింది. మృతులకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉండగా అందరి పెళ్లిళ్లు జరిగాయి. మరి కొద్ది నిమిషాల్లో స్వగ్రామం చేరుకునే సమ యంలో భార్యభార్తలు ప్రమాదంలో మృతిచెందడంతో బుధరావుపే టలో విషాదఛాయలు అలుముకున్నాయి. ములుగు ఎస్సై వెంకటేశ్వ ర్ రావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాలను పోస్టుమా ర్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని కొడుకు ఇ చ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జనగామ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

### 94.31 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, ఫిబ్రవరి 27 ,మేజర్ న్యూ సూర్య: జనగామ జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందిజిల్లాలో 94.31 శాతంగా పోలింగ్ నమోదైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.వరంగల్ – ఖమ్మం – నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో మొత్తం 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా, పోలింగ్ కేంద్రం నంబర్ 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జనగామలో 94.13 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 6 జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో 89.29 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 7 జెడ్పీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో 98.08 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 8 జెడ్పీఎస్ఎస్, కొడకండ్లలో 96.88 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 9 జెడ్పీఎస్ఎస్, తరిగొప్పులలో (వందశాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 10 జెడ్పీఎస్ఎస్, వెస్ట్ జాఫర్గఢ్ లో వంద శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 11 జెడ్పీఎస్ఎస్, బచ్చన్నపేటలో 87.14 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 12 జెడ్పీఎస్ఎస్ (బాలికల), ఘనపూర్ (స్టేషన్)లో 98.51 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 13 జెడ్పీఎస్ఎస్, ఈస్ట్ నర్మేటలో 96.77 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 14 – జెడ్పీఎస్ఎస్, రఘునాథపల్లిలో 97.87శాతం,





పోలింగ్ కేంద్రం నంబర్ 15 జెడ్పీఎస్ఎస్, లింగాల ఘనపురంలో 93.62 శాతం, పోలింగ్ కేంద్రం నంబర్ 16 జెడ్పీఎస్ఎస్, చిల్పూర్ లో 93.75 శాతంగా పోలింగ్ నమోదైందని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో మొత్తం ఉపాధ్యాయ ఓటర్లు 1,002 కు గాను 945 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు. అలాగే పురుష ఓటర్లు 614కు గాను 584 మంది, మహిళా ఓటర్లు 388కి గాను 361మంది తమ ఓటును సద్వినియోగించుకున్నారన్నారు. ఇందులో భాగంగా పోలింగ్ కేంద్రం నంబర్ 5 ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో, జనగామ పరిధిలో పురుష ఓటర్లు 307, మహిళా ఓటర్లు 204తో మొత్తం 511 మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 291, మహిళా ఓటర్లు 190తో మొత్తం 481 మంది ఓటర్లు తమ ఓటు తమ ఓటును ఉపయోగించు కున్నారన్నారు. పోలింగ్ కేంద్రం నంబర్ 6 జెడ్పీహెచ్ఎస్, పాలకుర్తిలో పరిధిలో పురుష ఓటర్లు 46, మహిళా ఓటర్లు 38తో మొత్తం 84 మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 44, మహిళా ఓటర్లు 31తో మొత్తం 75 మంది ఓటర్లు.పోలింగ్ కేంద్రం నంబర్ 7 జెడ్పీఎస్ఎస్, కామారెడ్డిగూడెంలో పరిధిలో పురుష ఓటర్లు 34, మహిళా ఓటర్లు 18తో మొత్తం 52 మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 33, మహిళా ఓటర్లు 18తో మొత్తం 51 మంది ఓటర్లు. పోలింగ్ కేంద్రం నంబర్ 8 జెడ్పీఎస్ఎస్, కొడకండ్లలో పరిధిలో పురుష ఓటర్లు 20, మహిళా ఓటర్లు 12తో మొత్తం 32 మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 20, మహిళా ఓటర్లు 11 తో మొత్తం 31 మంది ఓటర్లు. పోలింగ్ కేంద్రం నంబర్ 9 జెడ్పీఎస్ఎస్, తరిగొప్పులలో పరిధిలో పురుష ఓటర్లు 8 మహిళా ఓటర్లు 8 తో మొత్తం 16మంది ఓటర్లు కాగా పురుష ఓటర్లు 8 మహిళా ఓటర్లు 8తో మొత్తం 16మంది ఓటర్లు అన్నారు జిల్లాలోని 12 మండలాల్లోని 12 పోలింగ్ కేంద్రాల కు కేటాయించి న నాలుగు రూట్ ల నుండి పోలైన ఓట్ల పోలింగ్ బాక్స్ లతో సిబ్బంది నల్గొండలోని రిసెప్షన్ కేంద్రానికి తరలి వెళ్లారని తెలిపారు.



# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హనుమకొండ, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గానికి జరిగిన ఎన్నిక గురువారం జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు 15 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఉపాధ్యాయ ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ సాగింది. హనుమకొండలోని యూనివర్సిటీ లా కాలేజీ , కాకతీయ డిగ్రీ కళాశాల లోని పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించి పోలింగ్ సరళిని గురించి పోలింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో సాగుతున్న పోలింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలో 5215 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా ఇందులో



4780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీనికి సంబంధించి 91.66 ఓటింగ్ శాతం నమోదయింది. అదేవిధంగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 166 ఓట్లు ఉండగా 103 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ఈ మండలాల్లో 62.05 శాతం ఓటింగ్ నమోదయింది. మెదక్, నిజామాబాద్,, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి జిల్లాలోని నాలుగు మండలాలైన భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్, వేలేరు మండలాల్లో 4585 మంది ఓటర్లు ఉండగా 1780 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 38.82 ఓటింగ్ శాతం నమోదైనట్టు కలెక్టర్ తెలిపారు



# నేటి నుండి వరంగల్ నిట్ లో స్ప్రింగ్ స్ప్రీ2025 వేడుకలు



కాజీపేట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య: నేటి నుండి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్లో ప్రతిష్టాత్మక సాంస్కృతిక ఉత్సవం స్ప్రింగ్ స్ప్రీ 2025 వేడుకలు అంగ రంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు నిర్వహించే వేడుకలకు మొదటి రోజు ముఖ్య అతిథిగా గిన్నిస్ వరల్డ్ రికార్డు హోల్డర్ , పద్మశ్రీ డాక్టర్ కె. బ్రహ్మానందం హాజరై విద్యార్థు లతో ప్రత్యకంగా ముచ్చటించనున్నారు. 1978లో ఆవిర్భావించిన స్ప్రింగ్ స్ప్రి దక్షిణ భారత దేశంలో అతి పెద్ద సాంస్కృతిక ఉత్సవాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. స్ప్రింగ్ స్ప్రీ 2025 విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభూతిని అందించేదుకు , సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు వారికి గొప్ప జ్ఞాపకాలను అందించేందుకు సిద్ధమైందని నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి తెలిపారు.



## యోగా గురువు శ్రీనివాస్ కు కాకతీయ పురస్కారం

వర్ధన్నపేట,27ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య); యోగా గురువు శ్రీనివాస్ కు కాకతీయ పురస్కారం దక్కింది.గత 25 సంవత్సరాలుగా యోగాలో పోశాల శ్రీనివాస్ చేస్తున్న విశేష సేవలను గుర్తించిన ఇండస్ ఫౌండేషన్ వారు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా హనుమకొండలో జరిగిన కార్యక్రమంలో కాకతీయ పురస్కారాన్ని ముఖ్య అతిథి మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా అందజేసినట్లు పురస్కార గ్రహీత యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా యోగా గురువు శ్రీనివాస్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని భావించి, మానసిక,శారీరక ప్రశాంతతకు యోగా దోహదపడుతుందని భావించి గత 25 సంవత్సరాలుగా భారతీయ సనాతన ధర్మంలోని యోగ విద్యను 150 గ్రామాలలో సుమారు రెండు లక్షల మందికి యోగాలో ఉచిత శిక్షణను అందించినందుకుగాను ఈ పురస్కారం లభించిందని తెలియజేస్తూ,యోగా శిక్షణతో పాటు అనేక దేశభక్తి,ఆధ్యాత్మిక,సామాజిక,సాంఘిక కార్యక్రమాల్లో చేసిన విశేష సేవలను గుర్తించి ఇండస్ ఫౌండేషన్ అధినేత ఏనుగుల రాకేష్ రెడ్డి ఈ పురస్కారానికి ఎంపిక చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ అధినేత ఏనుగుల రాకేష్ రెడ్డి,సిఎస్ రంగరాజన్ చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు, స్వామి ప్రణవానంద దాస్,జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు,ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్,పద్మశ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యేలు ఎర్రబెల్లి దయాకర్ రావు, తాటికొండ రాజయ్య,వొడితల.సతీష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పది లక్షల బీమా ప్రమాద బీమా పాలసీ చెక్కును అందజేసిన

### తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ రవికుమార్

కొత్తగూడ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ (సూర్య): తపాలా శాఖ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ గ్రూప్ యాక్సిడెంట్ కార్డు పాలసీ కింద ప్రమాద బీమా పరిహారం రూ. 10 లక్షల చెక్కును వరంగల్ పోస్టల్ సూపరింటెంట్ రవికుమార్ గురువారం రోజున బాధిత కుటుంబానికి అందజేశారు. కొత్తగూడ మండలంలోనిపోగుళ్లపల్లి, గ్రామానికి చెందిన బానోత్ తారమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించారు. తారమ్మ ఇదివరకు పోగుళ్లపల్లి,లోని తపాలా బ్రాంచ్ కార్యాలయంలో తపాలా శాఖ తరపున టాటా గ్రూప్ యాక్సిడెంటల్ గ్యాంగ్ పాలసీ, రూ,399 రూపాయల ప్రీమియం తోటి పాలసీ ద్వారా 10 లక్షల ప్రమాద బీమా పాలసీ చేసి ఉన్నారు. ఈ పాలసీకి నామిని అయిన పాలసీదారుని భర్తకు బానోత్ సారంగం కు 10 లక్షల ప్రమాద బీమా చెక్కును తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ రవికుమార్ చేతుల మీదుగా గురువారం రోజున అందజేయడం జరిగింది. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ప్రమాదాల్లో మృత్యువాత పడితే ఆ లోటు తీర్చలేనిది అని అన్నారు. ఆ కుటుంబాల వేదన వర్ణనాతీతమని కాబట్టి ప్రతి ఒక్కరు ప్రమాద బీమా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ తరపున సుచందర్, తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు నర్సంపేట డి సంపత్ కుమార్ బ్రాంచ్ మేనేజర్ పి సునీత అసిస్టెంట్ మేనేజర్ మహబూబాద్ మరియు సబ్ పోస్ట్ మాస్టర్ రమేష్ వీరభద్రయ్య అశోక్ మేల్ వర్సెస్ నర్సంపేట సబ్ డివిజన్ మరియు దుర్గం సిరీస్ కుమార్ వీరన్న లక్ష్మీనారాయణ బిపిఎం పూజిత సునీల్ ప్రభాస్ నాగరాజు బిపిఎంలు కొత్తగూడా ఉపతపాల కార్యాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సజావుగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

గీసుగొండ,ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య):వరంగల్ జిల్లా గీసుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండల వ్యాప్తంగా 90 మంది ఓటర్లకు 85 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో సుమారు 62మంది పురుషులు,23 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి, గీసుగొండ తహసీల్దార్ ఎండి . రియాజుద్దీన్ తెలిపారు.

# పరకాల డివిజన్‌లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



### పరకాల డివిజన్‌లో 95.02 శాతం పోలింగ్ నమోదు

పరకాల, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ సూర్య, పరకాల డివిజన్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. డివిజన్‌లో ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించ చకోవ డానికి తరలి వచ్చారు. పరకాలలో 92.19, దామెరలో 92.10, నడికూడలో 93.33, ఆత్మకూర్‌లో 100, శాయంపేటలో 98.55 పోలింగ్ శాతం నమోదు అయి నట్లు పరకాల ఆర్డీఓ డాక్టర్ కె. నారాయణ తెలిపారు. గురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల విధులు నిర్వ హించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించారు. గురు వారం ఉద యం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటల సమయంలో ముగిసింది. పోలింగ్ కేంద్రాలను పరకాల ఆర్డీఓ డాక్టర్ కె.నారాయణ, పరకాల ఏసిపి సతీష్ బాబు, సిఐ క్రాంతి కుమార్ లు కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. డివిజన్ లో ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం కట్టుది ట్టమైన ఏర్పాట్లు చేసింది.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్




### పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ కొత్తపల్లిగోరి లో వంద శాతం పోలింగ్

రేగొండ/కొత్తపల్లిగోరి,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్ (సూర్య): ఉమ్మడి మండలంలో జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసాయని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. గురువారం రేగొండ జడ్.పి.హెచ్.ఎస్ లోని 65వ నెంబరు గల పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి పోలింగ్ ప్రక్రియను,భద్రత ఏర్పాట్లను పరిశీలించారు.ఉమ్మడి మండల తహశీల్దార్ల వివరాల ప్రకారం... గురువారం జరిగిన ఎన్నికల పోలింగ్ లో రేగొండ మండలంలోని 65వ నెంబరు గల పోలింగ్ కేంద్రంలో 67 మంది ఓటర్లకు గాను 65 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తపల్లిగోరి మండలంలోని 67వ పోలింగ్ కేంద్రంలో 25 మంది ఓటర్లకు 25 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుని వంద శాతం పోలింగ్ నమోదు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి,రేగొండ తహశీల్దార్ శ్వేతా రావు,కొత్తపల్లిగోరి తహశీల్దార్ వీరభద్రం, రెవెన్యూ సిబ్బంది, పోలింగ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలి..
### ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా
### జగ్గన్నపేట బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన పీవో



ములుగు రూరల్ , ఫిబ్రవరి 27 ( మేజర్ న్యూస్ సూర్య) : విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం మెనూ ప్రకారం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా సూచించారు. గురువారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో చేపట్టాల్సిన మరమ్మతు పనుల గురించి ఐటీడీ ఈఈ వీరభద్రంతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులు పరిశీలించారు. కిచెన్, డైనింగ్ ఏరియాను పరిశీలించి ఫ్లోరింగ్ మరమ్మతు పనులు చేపట్టాలని ఇంజనీర్లను ఆదేశించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులు, వార్డెన్ లను ఆదేశించారు. ప్రతీసారి విద్యార్థులకు వేడిగా వండిన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. టాయిలెట్ బ్లాకులలో నిర్వహించాల్సిన పనిలో నాణ్యత పాటించాలని, పెయింటింగ్తో అదనపు టాయిలెట్ బ్లాక్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. డార్మిటరీ భవనంలో కిటికీలకు మెష్ను అమర్చాలని, తలుపులు, కిటికీలు, ఫ్లోరింగ్ల మరమ్మత్తులు



చేపట్టాలన్నారు. జీసీసీ రికార్డులు తనిఖీ చేసి ఆహారపదార్థాల నిర్వహణ, రోజువారీ మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఈఈ





డి.వీరభద్రం, డిప్యూటీ ఈఈ ప్రశాంత్, అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మణ్, టెక్నికల్ ఆఫీసర్ సురేష్, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్, సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కడియం పరామర్శ

జఫర్ గడ్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: మండలం, తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన మారేపెల్లి సుధాకర్ ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన మండల నాయకుడు ఇల్లందుల మొగిలి తల్లి ఇల్లందుల ముత్తెమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.





అనంతరం తీగారం గ్రామానికి చెందిన తౌటీ శంకరయ్య దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, డిసిసి కార్యదర్శి అన్నెబోయిన బిక్షపతి జిల్లా నాయకులు కుల్ల మోహన్ రావు, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మాజీ జెడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి, గాదపాక సుధాకర్ బాబు, అన్నెపు అశోక్, మండల యాదగిరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, గోన జయపాల్ రెడ్డి, కుల రాజు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ హవా నడుస్తుంది



## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు

స్టేషన్ ఘనపూర్,ఫిబ్రవరి27,మేజర్ న్యూస్(సూర్య):గల్లీ నుంచి ఢిల్లీ దాకా బీజేపీ హవా నడుస్తుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామారావు అన్నారు.వరంగల్, నల్గొండ,ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో జరుగుతున్నటువంటి ఎన్నికల సరళిని గురువారం ఆయన పర్యవేక్షించారు. అనంతరం జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ తో కలిసి విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ పథకాలకు ఆకర్శితులైన ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, నేటితో ఉపాధ్యాయ, అధ్యాపకులుకూడాబీజేపీ అభ్యర్థిని సరోత్తం రెడ్డిని బలపరిచారని తెలిపారు. బీజేపీ అభ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు. ఓటింగ్ లో పాల్గొన్న టీచర్లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటిలో నిలబెట్టె అభ్యర్థులుకూడా లేని పార్టీలకు మోదీని విమర్శించే హక్కు లేదని ఎద్దేవ చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కో-కన్వీనర్ ఇనుగాల యుగేంధర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజి రెడ్డి, స్థానిక మండల అధ్యక్షుడు సట్ల వెంకటరమణా గౌడ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రడపాక ప్రదీప్, జిల్లా కార్యవర్గ సభ్యులు కందిమల్ల కృష్ణమూర్తి, జిల్లా సీనియర్ నాయకులు వెంకన్న, బూర్ల విష్ణు, మంద రాజేష్ రెడ్డి, రావుల రమేష్ , రాజేశ్వర్ రెడ్డి, కత్తుల రాజు యాదవ్ , దీగోజు వెంకటయ్య, కొమురయ్య , శివ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి27 మేజర్ న్యూస్ (సూర్య): ఎనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ నగర్ కు చెందిన జక్కోజు శివ కృష్ణ చారి, వయస్సు 31 సంవత్సరాలు ,వృత్తి కూలీ పని.రోజు వారి కూలీ డబ్బుల తో తరచు మద్యం సేవించేవాడు. మద్యానికి బానిసై రోజు ఇంట్లో భార్య తో గొడవ పడేవాడు.ఈ క్రమంలో బుధవారం రోజు సాయత్రం మృతుడి భార్య మరియు తల్లి ఇంటి ముందు కూర్చున్నప్పుడు మద్యం తాగి ఇంటికి వచ్చి ఇంటి లోపలికి వెళ్లి తలుపులు వేసుకొని,పడుకున్నాడని అనుకొని కొద్ది సేపటి తరువాత తలుపులు తీయకపోతే సరికి కిటికీలోంచి చూడగా ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని చనిపోయాడని మృతుడి భార్య జక్కోజు లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎనుమాముల ఇన్స్పెక్టర్ ఏ. రాఘవేందర్ తెలిపారు.

## బెల్ట్ షాప్ పై టాస్క్ ఫోర్స్ దాడులు

### రూ.76 వేల విలువ గల మద్యం సీజ్



గీసుగొండ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపుపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసిన సంఘటన వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. మొగిలిచర్ల గ్రామంలోని కిరాణా షాపుల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారన్న సమాచారం టాస్క్ ఫోర్స్ పోలీసులకు అందింది.ఈ నేపథ్యంలో సదరు షాపుపై టాస్క్ ఫోర్స్ అధికారులు సోదాలు చేశారు.ఈ క్రమంలో బేల పూర్ణ చందర్ అనే వ్యక్తి షాపు నుండి రూ.76 వేల విలువ గల మద్యాన్ని పట్టుకుని గీసుగొండ పోలీసులకు అప్పగించారు. అక్రమ మద్యం అమ్ముతున్న వారిపై కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.దాడుల్లో ఏసీపీ మధుసూదన్,సీఐ పవన్ కుమార్,ఎస్.ఐ వంశీకృష్ణ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతంగా మెట్టుగుట్టపై మహాశివరాత్రి వేడుకలు



కాజీపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలంలోని మడికొండ గ్రామంలో గల మెట్టుగుట్ట పైన స్వయంభువుగా వెలసిన శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటాయి. ఉదయం 3 గంటల నుండి శివలింగానికి విశేష అర్చనలు మొదలుకొని సాయంత్రం ఎనిమిది గంటలకు శివపార్వతుల కళ్యాణం అనంతరం శివ భక్తులు అగ్గి రవ్వలపై నడుచుకుంటూ వెళ్లి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను దర్శించుకుని దేవదేవుడు ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో మడికొండ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జి జయరాజ్ మెట్టుగుట్టపై విధులు నిర్వహించిన అనంతరం అగ్గి రవ్వలపై నడిచి మహాదేవుడిపై ఉన్న తన భక్తిని చాటుకున్నాడు.

## మాజీ ఎమ్మెల్యే రాజయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### బీఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి27,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోమార్చి 2 న నిర్వహించేతెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ఉపముఖ్య మంత్రి,బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారపల్లి ప్రసాద్ కోరారు.గురువారం డివిజన్ కేంద్రంలో ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ తాటికొండ రాజయ్య తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాష్ట్రానికి తొలి ఉపముఖ్యమంత్రిగా, ప్రజలకు సేవకుడిగా సేవలు చేశారని పేర్కొన్నారు.అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధితో పాటుప్రజల సంక్షేమానికి పాటుపడ్డారని పేర్కొన్నారు. నియోకవర్గ అభివృద్ధి ప్రదాత రాజన్న పుట్టినరోజును బీఅర్ఎస్ పార్టీ యువత ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ వేడుకల్లో నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు.




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏటూరు నాగారం ఎ.ఎస్.పి శివం ఉపాధ్యాయ

వెంకటాపురం .నూగూరు ఫిబ్రవరి 27 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండల కేంద్రంల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏటూరు నాగారం ఎ.ఎస్.పి శివం ఉపాధ్యాయ ఐపీఎస్ గురువారం పరిశీలించారు. పోలింగ్ శాంతియుత ప్రశాంతంగా నిర్వహించేందుకు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పలు సూచనలు, సలహాలు తో ఆదేశాలు జారీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో వెంకటాపురం సీఐ బండారి కుమార్ వెంకటాపురం ఎస్ఐ కొప్పుల. తిరుపతిరావు, వాజేడు ఎస్సై రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### ఓటేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు

### మధ్యాహ్నం తరువాత పెరిగిన పోలింగ్

### పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డిసిపి

కమలాపూర్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో ముగిశాయి. పోలింగ్ ప్రారంభంలో ఓటింగ్ మందకోడిగా సాగినప్పటికీ మధ్యాహ్నం తర్వాత ఓటు వేయడానికి పట్టభద్రులు పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. చాలా మంది పట్టభద్రులు పిల్లలతో కలిసి వచ్చి ఓటు వేసి వెళ్లారు. పోలింగ్ కేంద్రాన్ని హనుమకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్, సెంట్రల్ జోన్ డీసీపీ సలీమా సందర్శించారు. ఎన్నికలు జరుగుతున్న పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఎన్నికల సమయం ముగిసేసరికి క్యూ లైన్ లో భారీ సంఖ్యలో ఓటర్లు వేచి ఉన్నారు. మండలంలో పట్టభద్రుల ఓటర్లు 2188 ఉండగా 1607 ఓట్లు నమోదు అయ్యాయి. ఉపాధ్యాయుల ఓట్లు 80 ఉండగా 78 ఓట్లు నమోదు అయ్యాయి. ఈ పట్టభద్రుల ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు వేయడానికి అంతగా ఆసక్తి చూపినట్లుగా కనిపించలేదు. మొత్తంగా చూస్తే ఎవరు గెలిచిన తక్కువ మెజారిటీ తో గెలుస్తారు అనే సంకేతాన్ని ఇస్తుంది ఈ పోలింగ్ శాతం. ఎవరికి వారు మేమే అంటే మేమే గెలుస్తాం అన్నట్టుగా సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారు. భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవడానికే ఇచ్చినప్పటికీ 581 పట్టభద్రులు ఓటు వేయడానికి రాకపోవడంతో పలువురు మేధావులు విమర్శలు చేస్తున్నారు. చదువుకున్న పట్టభద్రులే ఇలా చేస్తే చదువుకోని వారి పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. సమాజాన్ని మేల్కొల్పాల్సిన వారే భావితరాల ప్రజల భవిష్యత్తుకు నిర్మాతలు కావలసిన వారే ఓటును దుర్వినియోగం చేసి సమాజానికి ఎం మెసేజ్ ఇస్తున్నారో అర్థం కావడం లేదని అంటున్నారు.










### పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సరళిని పర్యవేక్షించిన తహసీల్దార్ విజయ్ సాగర్



వర్ధన్నపేట,27ఫిబ్రవరి(మేజర్ న్యూస్ సూర్య); ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని వర్ధన్నపేట తహసీల్దార్ విజయ్ సాగర్ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు.గురువారం జరిగిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా వర్ధన్నపేట మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ విజయ్ సాగర్,వర్ధన్నపేట ఎస్ఐ మెరుగు రాజు లు సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని బూత్ లను సందర్శించి ఎన్నికల సరళిని పర్యవేక్షించి ఎలాంటి సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య పోలింగ్ నిర్వహించి ఓటర్లకు ప్రశాంత వాతావరణం కల్పించారు.

## అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న



జఫర్ గడ్, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో అన్ని దానంలోకి అన్నదానం మిన్న అని ఆర్య సంఘం జిల్లా నాయకులు మండల నాయకులు అన్నారు జఫర్గడ్ మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. ప్రతి అమావాస్య రోజు జఫర్గడ్ మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఆర్యవైశ్యులు సేవారంగంలో ఎప్పుడూ ముదు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు మహాజన ఆర్య వైశ్య జోన్ చైర్మన్ గందె సోమన్న, ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమన్న, బజ్జూరి. సంతోష్, గందె సీతారాములు, దాంశెట్టి రాములు,పాలకుర్తి రాజయ్య,భువనగిరి శ్రవణ్, నాగరాజు,అంచూరి శ్రీ రాములు,మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు అంచూరి. యుగేందర్ ధనమ్మ,గందె మురళి, ఇమ్మడి అశోక్ మాధవి, రేవూరి శ్రీనివాస్, రేవూరి రమేష్, దొడ్డ రమేష్, పట్టూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ పట్టణంలో న్యూట్రీషన్ సెంటర్ ప్రారంభోత్సవం



డోర్నకల్ ఫిబ్రవరి 27: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ పట్టణంలో నూతనంగా హెర్బల్ లైఫ్ న్యూట్రీషన్ సెంటర్ ను ముఖ్య అతిథులు సీనియర్ వెల్నెస్ కోచ్ సుబ్బు,మున్సిపల్ వైస్ చైర్మన్, డోర్నకల్ మాజీ సర్పంచ్ కోటిలింగం చేతులు మీదుగాప్రారంభించారు.డోర్నకల్ పట్టణంలో ఎస్.బి.ఐ బ్యాంకు సమీపంలోని కాకతీయ గ్రామీణ బ్యాంకు ఎదురుగా ప్రారంభించారు.పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఈ యొక్క అవకాశం సద్వినియోగం చేసుకోని మీ వ్యక్తిగత ఆరోగ్యం అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.మండల ప్రజలకు అందుబాటులో ఈ న్యూట్రీషన్ కేంద్రం ప్రారంభించడం శుభపరిణామమని ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవితానికి ఉచిత ఆరోగ్య సలహల కోసం ఈ కేంద్రాన్ని సంప్రదించలని సూచించారు ప్రతి రోజూ ఉదయం 7గం నుండి 10 గంటలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లెల్ల మాజీ సర్పంచ్ సూరయ్య,హరికృష్ణ, శ్రీకాంత్,ఇంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సరోత్తమ్ రెడ్డి కి ఓటు వేసిన వారికి కృతజ్ఞతలు..

### భాజపా రాష్ట ప్రధనకార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి




పాలకుర్తి పిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులకు ,ఆయన గెలుపు కోసం పని చేసిన కార్యకర్తలకు కృషి చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు అని బారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి అన్నారు ,ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భాజపా మండల అధ్యక్షుడు మారం రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ - వరంగల్- ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కడ అడిగిన ఉపాధ్యాయులు సరోత్తమ రెడ్డికి ఓటు వేశారు అని భారతీయ జనతా పార్టీ గెలుపు తధ్యమని అన్నారు రానున్న రోజుల్లో కూడా భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో కూడా అధికారం లోకి రావడం తథ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సౌడా రమేష్ ,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,ఎమ్మెల్సీ నియోజకవర్గ ప్రభారి శివరాజ్ యాదవ్,నియోజకవర్గ కన్వీనర్ పుసాల శ్రీమాన్,జిల్లా అధికార ప్రతినిధి నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు కమ్మగని శ్రీకాంత్,దుంపల సంపత్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర,పట్టణ అధ్యక్షులు సంతోష్,మండల ఉపాధ్యక్షులు రాజు,మండల కార్యదర్శి రాజు, యువమోర్చ జిల్లా నాయకులు పూజారి మహేష్,బూత్ అధ్యక్షులు బెల్లి సతీష్,ముకుందం,సోషల్ మీడియా కన్వీనర్ బానోత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ





పాలకుర్తి పిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకుడు, శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ బోనగిరి విద్యాసాగర్ తన తల్లి కీ "శే బోనగిరి విజయలక్ష్మి జ్ఞాపకర్థం పాలకుర్తి మండల కేంద్రం లో ఆల్ ఇన్ వన్ సూపర్ మార్కెట్ వద్ద మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాల కెల్లా అన్నదానం ముఖ్యమైనదని, పాలకుర్తి మండలంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద కార్యక్రమం చేయడం చాలా అభినందనీయమని అన్నారు. జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో వైశ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని, జిల్లాలో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, పాలకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బోనగిరి రంగయ్య,జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్ల సోమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు చీదర జగదీష్, జిల్లా కార్యదర్శులు నంగునూరు రవీందర్,బోనగిరి కృష్ణమూర్తి,తమ్మి కృష్ణమూర్తి,మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు, తమ్మి రాంబాబు,మారం రవికుమార్,రాపాక సోమశేఖర్,పబ్బ సంతోష్, రాపాక రమేష్, రాపాక ఉదయ్,బోనగిరి భాస్కర్, గట్టు రవి,తమ్మి శ్రీనివాస్, బజ్జూరి రమణ,అల్లాడి వాసవి మరియు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతోనే ఆరోగ్యం

### నూతన జిమ్ సెంటర్ ప్రారంభించిన యువనేత నూకల.అభినవ్ రెడ్డి

డోర్నకల్ ఫిబ్రవరి 27:మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో కోదిరిపాక.రాజయ్య నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హనుమాన్ వ్యాయామశాల జిమ్ సెంటర్ ను నరేష్ రెడ్డి రాజకీయ వారసుడు స్నేహ యూత్ అధ్యక్షులు నూకల.అభినవ్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు.శ్రీహనుమాన్ వ్యాయామశాల యజమాన్యం కొదిరిపాక రాజయ్య,కోచ్ కొత్తకోండ రాంబాబు,నూకల.అభినవ్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ మాజీ సర్పంచ్ రాంలాల్,అశోక్ గౌడ్,డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

### - 41మంది సంపూర్ణముగా ఓటు హక్కు వినియోగం

దంతాలపల్లి,ఫిబ్రవరి 27 (సూర్య న్యూస్ ): దంతాలపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా మూశాయి. మండలంలో 41 మంది ఓటర్లు ఉండగా,38 మంది పురుషులు,8 మంది స్త్రీలు పూర్తిస్థాయిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.కట్టుదిట్టమైన భద్రత మధ్య నల్లగొండ ఆర్జాల బావి దగ్గర ఉన్న స్ట్రాంగ్ రూంలకు బ్యాలెట్ బాక్సును తరలించారు. కార్యక్రమంలో ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్ శారద,సెక్టార్ ఆఫీసర్ మెజిస్ట్రేట్, ఆర్టికల్చర జిల్లా అధికారి జినుగు మరియన్న,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీమోద్దీన్, దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# మొగుళ్ళ పల్లిలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య ) నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా మండల కేంద్రంలో ని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఈ పోలింగ్ కేంద్రంలో 31 మంది ఓటర్లు ఉండగా 30 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ శాతం 97% పోలింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు. ఎన్నికల ముగింపులో మొగుళ్ల పల్లి తాసిల్దార్ సునీత, చిట్యాల సిఐ డి.మల్లేష్, మొగుళ్ల పల్లి ఎస్సై బి.అశోక్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ పోలింగ్ కేంద్రాన్ని ఆర్ డి ఓ రవి,అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ సందర్శించారు

## రేషన్ డీలర్ల తూకపు యంత్రాలు పరిశీలన , స్టాంపింగ్



పాలకుర్తి పిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండలం లోని ఉన్న రేషన్ షాప్ లో ఉన్న కంట లను గురువారం జిల్లా తునికల కొలతల అధికారి వి. శ్రీనివాస్ లు పరిశీలించి స్టాంపింగ్ లు వేయడం జరిగింది. ఈ కార్యక్రమం పాలకుర్తి గ్రామ పంచాయతీ వద్ద జరిగగా పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్ మరియు ఆర్ ఐ రాకేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా తూనికల కొలతల అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకుర్తి మండలంలోని అన్ని రేషన్ డీలర్లకు సంబంధించినటువంటి కాంతాలు పరిశీలించి వాటికి స్టాంపులు వేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మగాని రమేష్ గౌడ్, మండల గౌరవ అధ్యక్షుడు బోనగిరి నారాయణ, మండల నాయకులు బొగ్గారపు వెంకటేశ్వర్లు, మదర్, చిత్ర నాయక్ తదితర రేషన్ డీలర్లు, జిల్లా తూనికల సిబ్బంది పాల్గొన్నారు.

## బండారు శ్రీను గౌడ్ కు చిలువేరు సమ్మి గౌడ్ పరామర్శ....

### ఆర్థిక సహాయం అందజేత...



కేసముద్రం,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ బండారు శీనుకు ఇటీవల పక్షవాతం వచ్చి వరంగల్ హాస్పిటల్ నుండి తిరిగి ఇంటికి చేరుకున్న విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గురువారం బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆర్థిక సహాయం అంద జేశారు.అనంతరం శ్రీను ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఫిజియోథెరపీ ద్వారా త్వరగా కోలుకుంటావని, ఇక నుండి అన్ని విధాల మా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో చీకటి కిరణ్, బండారు గోపి, పబ్బతి సారంగం,మోరపాక యాకయ్య,రేగుల వెంకటరమణ,ఎసల్ల సత్యనారాయణ,చాగంటి శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



కొత్తగూడ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ (సూర్య) తాటి చెట్టు పై నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తగూడ మండలంలోని పోగుల్ల పల్లిగ్రామంలో బుధవారం రోజున చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల అనగా ఫిబ్రవరి 17వ తేదీన ఆదివారం రోజున పొగుల్లపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాములు (67) తాటి కమ్మల కోసం సమీపంలోని తాటిచెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు జారడంతో రాములు తాటిచెట్టు పైనుంచి కిందపడితీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రు డిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎం జిఎంకుతరలించారు. చికిత్సఅందిస్తుండగా రాములు బుధవారం,రోజునమృతిచెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. నిరుపేద అయినటువంటి మృతుడు రాములు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితోమండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన యాటాల ఆగయ్య అనారోగ్యంతో ఈ నెల 17 వ తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమ మల్లయ్య గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు యాటాల సోమనర్సయ్య, ఐలయ్య, కోడళ్ళు, వెంకటమ్మ, పద్మ, మనవాళ్ళు సోమన్న, పవన్, మహేష్, ప్రేమ్ జీత్, గాయాల సమ్మయ్య, బహుజన కులాల ఐక్య వేదిక నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, దౌపాటి రవి, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక రాంచందర్, , రెహమాన్, ఎడవెల్లి కుమార్ , గాదెపాక మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్




## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ డి.యస్ వెంకన్న

పాలకుర్తి ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్(సూర్య):వరంగల్, నల్లగొండ,ఖమ్మం ఉమ్మడి జిల్లాలా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 6వ బూత్ లో పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 84 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 75మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 44మంది పురుష ఉపాధ్యాయులు, 31మంది మహిళా ఓటర్లు ఓటు వేశారు.సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియగా 96శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.కాగా




సాయంత్రం స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న పోలింగ్ బూత్ సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.పాలకుర్తి మండలంలో పోలింగ్ ఆఫీసర్ ఫణి కుమార్, అడిషనల్ పోలింగ్ ఆఫీసర్ రవీందర్ నేతృత్వంలో పోలింగ్ ఏర్పాటు చేయటం జరిగింది.వారి వెంట పాలకుర్తి తహసీల్దార్ శ్రీనివాస్ ఆర్ఐ రాకేష్ ఉన్నారు. పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి ఆధ్వర్యంలో పోలింగ్ స్టేషన్ వద్ద ఎలాంటి ఆవంచనియ సంఘటనలు కలగకుండా చూసుకున్నారు. అదేవిదంగా ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాలకుర్తి వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో పోలింగ్ సిబ్బంది సూర్యప్రకాష్, రామకృష్ణ, రాకేష్, ఏ యన్ యం స్రవంతి ఆశ ఆరోగ్య కార్యకర్తలు, సరిత అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# హసన్పర్తిలో ప్రశాంతంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు.



హసన్పర్తి ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య). ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల గురువారం హసన్పర్తి మండలంలో ప్రశాంతంగా ముగిసింది. హసన్పర్తి హైస్కూల్లోని 24వ బూతులో మొత్తం 784 ఓటర్లు ఉన్నారు. ఇందులో 751 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషులు 486, మహిళలు 265 మంది ఉండగా పోలింగ్ శాతం 95. 79 గా నమోదయింది. పోలింగ్ కేంద్రంలో అభ్యర్థులైన పులి సర్వోత్తమ్ రెడ్డి, పూల రవీందర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ లు పోలింగ్ బూత్ లను సందర్శించారు. పోలింగ్ కేంద్ర కేంద్రం బయట ఉపాధ్యాయులతో మాట్లాడుతూ తమకే ఓటు వేయాలని అభ్యర్థించారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సాగింది. పోలింగ్ కేంద్రంలో పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇన్స్పెక్టర్ వట్టే చేరాలు నేతృత్వంలో బందోబస్తు నిర్వహించారు

# పంగిడి మల్లన్న పెద్ద పట్నం

## శివనామస్మరణతో మార్మోగిన పరిసరాలు.

తరిగొప్పుల, ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) కోరిన భక్తుల కొంగు బంగారం అయ్యే పంగిడి మల్లన్న పెద్ద పట్నం కార్యక్రమం భక్తులకోలాహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. గురువారం రోజున మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామ శివారులో పంగిడి మల్లన్న వద్ద భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహాశివరాత్రి ని పురస్కరించుకునితెల్లవారుజామున స్వామి వారి పెద్ద పట్నం కార్యక్రమాన్ని బెల్లంపరమేశ్వర్, బెల్లం నరసయ్య కళాబృందం సుమారు మూడుగంటలకు పైగా పంచవర్ణాలతో పెద్దపట్నాన్ని వేశారు. రాత్రంతాశివనామస్మరణలతో ఆ ప్రాంత. అంత శివ నామ స్మరణతో మార్మోగింది భక్తులు పెద్దపట్నాన్నితొక్కేందుకు ఉత్సాహం కనబరిచారు. ముందుగా ఆలయపూజారులు, యాదవ సంఘం సభ్యులు ఉత్సవ విగ్రహాలను తీసుకొని పట్నం దాటారు. అనంతరం భక్తులనుఅనుమతించడంతో శివసత్తులు కేకలతో పట్నం పైకి ఒక్కసారిగాదూసుకెళ్లి ఆటపాటలతో ఆనందం పొందారు. అధిక సంఖ్యలోభక్తులు రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండాయాదవ సంఘం అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మేకలరాజు, గడ్డి మొగిలి, కాసాని గాలయ్య, బుట్టి శ్రీశైలం, బుట్టి గట్టయ్య,కుంభం రమేష్, పెండ్లి సంపత్, అపరాప రమేష్, కాసాని సంపత్, గాలి బిక్షపతి, గాలి పోశయ్య, అపరాప కనకయ్య, రాజు, మానుకకనకరాజు, యాదయ్య, కాటం మల్లేష్, సారయ్య, తదితరులుపాల్గొన్నారు.

## అనుమతులు లేకుండాఇసుక రవాణా చేపట్టకూడదు

### ఎస్సై రమేష్ బాబు



నెల్లికుదురు ఫిబ్రవరి27 మేజర్ న్యూస్(సూర్య) అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపట్టినట్లయితేకఠినచర్యలు తప్పవని ఎస్సై రమేష్ బాబు అన్నారు.గురువారం మండల కేంద్రంలోఉదయం అనుమతులు లేకుండాఇసుక తరలింపు చేస్తున్నఇద్దరు వ్యక్తులపైఎస్సై రమేష్ బాబుకేసు నమోదు చేశారు.అనంతరంఎస్సై మాట్లాడుతూపోలీస్ పెట్రోలింగ్ చేస్తుండగాఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ని ఆపి వివరాలుఅడగడంతో అనుమతులు లేకుండా ఇసుక తరలింపు చేస్తున్నారని నిర్ధారించుకొని ట్రాక్టర్ డ్రైవర్ గుణగంటిఉమేష్,ట్రాక్టర్ ఓనర్ కర్నే సాయిపైకేసు నమోదు చేశామని అన్నారు.ఎవరైనా అక్రమంగా ఇసుకతరలించాలని చూస్తే ఊరుకునేది లేదని,ఇసుకతరలించినట్లయితేప్రభుత్వ అనుమతులు తప్పనిసరి అని హెచ్చరించారు.

## మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఏర్పాటు





ఇనుగుర్తి, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య):ఇనుగుర్తి నూతన మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా గోపి మరియు కేసముద్రం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కమటం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంక్షేమ సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులుగా వద్దిరాజు కిషన్,అధ్యక్షులుగా పింగిలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మామిడి శోభన్, కోశాధికారిగా ఆది చందు, ఉపాధ్యక్షులుగా బొర్ర శ్రీనివాస్, బండి శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాపయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులురాజా గౌడ్



నెల్లికుదురు ఫిబ్రవరి 27మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ కార్యకర్త పిట్టల యాకయ్య తండ్రి పిట్టల పాపయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతోగురువారంమాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్,స్థానిక ఏఎంసి తొర్రూరుడైరెక్టర్ తూళ్ళనరేందర్,గ్రామ శాఖ అధ్యక్షులుదేగలవెంకన్న తో కలిసి కాంగ్రెస్ పార్టీనాయకులు బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్లరాజా గౌడ్ ఆర్థిక సహాయం అందజేసికుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.వారి వెంటసీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి గోవర్ధన్ రెడ్డి,పెరుమాండ్ల మల్లేశం,దేగల మల్లయ్య,చెన్నబోయిన శ్రీనివాస్,వేణు తదితరులు ఉన్నారు.

# మరిపెడలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

## - పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్







మరిపెడ,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్(సూర్య):వరంగల్, నల్లగొండ,ఖమ్మం ఉమ్మడి జిల్లాలా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన 49వ బూత్ లో పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 91 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 90మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 64 మంది పురుష ఉపాధ్యాయులు,26మంది మహిళా ఓటర్లు ఓటు వేశారు.సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగియగా 99శాతం ఓటింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.కాగా మధ్యాహ్నం తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్ పోలింగ్ బూత్ సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు.మరిపెడలో ప్రిసైడింగ్ ఆఫీసర్ తొర్రూర్ డీటీ నర్సయ్య విధులు నిర్వహించగా, డీఎస్ఓ ప్రేమ్ కుమార్ నేతృత్వంలో పోలింగ్ ఏర్పాటు చేయటం జరిగింది.వారి వెంట మరిపెడ ఆర్ఐ శరత్ కుమార్ ఉన్నారు.

మెడికల్ క్యాంప్ ఏర్పాటు..

మరిపెడ మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ బూత్ వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరిపెడ వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ సిరి,ఏఎన్ఎం ఝాన్సీ,ఆశ ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముసిగిన ఎమ్మెల్సీ పోలింగ్

నర్సంపేట, ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన 3 ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ పరిధిలోని ఆరు మండల కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.నర్సంపేటలో 334 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 236, మహిళలు 98 మంది ఉన్నారు. చెన్నారావుపేటలో 59 మంది అందులో పురుషులు41, మహిళలు18 ఉన్నారు. ఖానాపూర్ 73మంది ఉండగా పురుషులు63, మహిళలు10 మంది ఉన్నారు. నెక్కొండలో 71 మంది ఉన్నారు. ఇందులో పురుషులు53, మహిళలు18 ఉన్నారు. నల్లబెల్లిలో 63 ఉండగా అందులో పురుషులు49, మహిళలు14 ఉన్నారు. ఇక దుగ్గొండి మండలంలో 60 ఉండగా అందులో పురుషులు43, మహిళలు17 కలరు. నర్సంపేట నియోజక వర్గంలోని మండలకేంద్రాల్లో ఉదయం నుండే ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల బాట పట్టారు. పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటీ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. మండలాల వారీగా సాయంత్రం వరకు నమోదైన పోలింగ్ వివరాలను అధికారులు వెల్లడించారు. నర్సంపేటలో 94.91, చెన్నరావుపేట 94.92, ఖానాపూర్ 94.52, నెక్కొండ 97.18, నల్లబెల్లి 95.24, దుగ్గొండి 91.67 శాతం ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు.



## నడి కూడలో ప్రశాంతంగా ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు






### 93:30 శాతం పోలింగ్

### ఎన్నికల నిర్వహణను పరిశీలించిన ఏసిపి సతీష్ బాబు..

### సీఐ క్రాంతి కుమార్

నడి కూడ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: నడి కూడ మండల కేంద్రంలో జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 29వ పోలింగ్ బూత్ లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసు వారి భారీ బందోబస్తు మధ్యలో ప్రశాంతమైన వాతావరణం లో 93.30 శాతం పోలింగ్ కావడం జరిగింది. నడి కూడ మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 45. అందులో 42 ఓట్లు పోలింగ్ కావడం జరిగింది. మహిళల ఓట్లు తొమ్మిది పురుషుల ఓట్లు 33 పోలింగ్ కావడం జరిగింది. ఎప్పటికప్పుడు మండల తహసిల్దార్ నాగరాజు పోలింగ్ బూత్ ను పరిశీలిస్తూ ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాట్లు చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టడం జరిగింది. అదేవిధంగా ఎన్నికల నిర్వహణను పరకాల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సతీష్ బాబు ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ పరిశీలించారు.

## రాజీ పై కొడవలితో దాడి చేసిన వ్యక్తి అరెస్ట్ ఎస్ ఐ మురళీధర్ రాజ్

కేసముద్రం,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): కోమటిపల్లి గ్రామ శివారు మూలస్థంభం తండాకు చెందిన నునావత్ రాజీ అనే మహిళతో తన మరిది నునావత్ రమేష్ అనే వ్యక్తి బుధవారం ఇంటి స్థలం విషయంలో గొడవపడి రాజీ పై కొడవలితో దాడి చేయగా రాజీ తలకు, కుడి చేతికి,వీపు మీద తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. బాధితురాలు రాజీ భర్త ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,రమేష్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## ఎన్నిక ఏదైనా..... గెలుపు బిఆర్ ఎస్ దే....? సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి



మొగుళ్ళపల్లి ఫిబ్రవరి 27 మెజర్ న్యూస్ (సూర్య ) ఎన్నికలు ఏవైనా గెలుపు పీఠం బి ఆర్ ఎస్ పార్టీ దే అని సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, ములకలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చదువు అన్నా రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసి.సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకోవాలనిపిలుపునిచ్చారు. గురువారం బీఆర్ఎస్ ముల్కలపల్లి గ్రామ కమిటీ ఎన్నికున్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలనుఎండగడుతూ..ప్రజల మద్దతును కూడా గడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. 6 గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయినప్పటికీ ఏ ఒక్క హామీని సరిగ్గా నెరవేర్చిన దాఖలాలు లేవని ఆయన మండిపడ్డారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ ముల్కలపల్లి గ్రామ నూతన కమిటీ అధ్యక్షునిగా ఆశాడపు వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఓనపాకుల రాజమౌళి, గ్రామ యూత్ అధ్యక్షునిగా నక్క దేవేందర్, ఉపాధ్యక్షులుగా కురిమిండ్ల మహేష్, తాళ్లపల్లి అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పులి మల్లారెడ్డి, అంబరగొండ శ్రీనివాస్, నల్లభీం జగన్, మోరే కుమార్, ఓనపాకల చిన్నయ్య, ఓనపాకల రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.ద

## పిఆర్ టి యు అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి గెలుపు ఖాయం.. - సంపూర్ణ ఓటు హక్కు వినియోగం హర్షనీయం



దంతాలపల్లి ఫిబ్రవరి27 (సూర్య న్యూస్) ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా దంతాలపల్లి మండలానికి సంబంధించి 41 ఓట్ల గాను 41 ఓట్లు నమోదు అయ్యాయిఈ సందర్భంగా పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్ హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందుతున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెల్లి మహేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గొడిశాల రఘు, జిల్లా బాధ్యులు పల్లె యాకమల్లయ్య , సీనియర్ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి, మండల బాధ్యులు మధుకర్ రెడ్డి, బేతమల యాకన్న, కుమారస్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల చూపు.... భారతీయ జనతా పార్టీ వైపు...!

### పులి సరోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా కృషి బిజెపి మండల అధ్యక్షుడుని అభినందించిన బిజెపి పెద్దలు



మొగుళ్ల పల్లి ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య ) ఉపాధ్యాయుల చూపు ఓటు భారతీయ జనతా పార్టీ వైపే ఉందని మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న వరంగల్, నల్గొండ, ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా శ్రమించిన బిజెపి శ్రేణులు, టీయూపీఎస్ ఉపాధ్యాయ సంఘం బాధ్యులను బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిధర్ రెడ్డి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డిలు అభినందించారు. గురువారం మొగుళ్లపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొగుళ్లపల్లి మండలంలో 31 మంది టీచర్స్ ఎమ్మెల్సీ ఓటర్లు ఉండగా..కష్టపడి ప్రతి ఓటర్ ను కలిసి బిజెపి అభ్యర్థికి మద్దతు కూడగట్టిన బిజెపి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డికి ఈ సందర్భంగా బిజెపి పెద్దలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 31 మంది ఎమ్మెల్సీ ఓటర్లలో..30 ఓట్లు పోలు కాగా..80 శాతం ఓట్లు బిజెపికే పడేలా కృషిచేసిన వారందరినీ అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై పూర్తి విరక్తి చెందిన మేధావులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇచ్చే తీర్పును ఆసరాగా చేసుకుని..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో..బిజెపి పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి, మాజీ మండలధ్యక్షుడు చెవ్వ శేషగిరి,బిజెపి రాష్ట్ర నాయకులు కుమ్మరి సారయ్య,తపస్సు జిల్లా బాధ్యులు శ్రీరామ్ రఘుపతి, రామ రమేష్,పార్లమెంట్ కో కన్వీనర్ ప్రసాద్ రావు, జిల్లా కార్యదర్శి అన్నం శ్రీనివాస్, దళిత మోర్చామాజీ జిల్లా అధ్యక్షులు బండారి రవీందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు వేముల రాజయ్య,మండల నాయకులు బండారి శ్రీనివాస్, బలుగూరి కిషన్ రావు, రేపా ల శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డి, చింతకింది రాజేశం, చిలుక మారి రాజేంద్రప్రసాద్, బండారి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల.



పరకాల రూరల్ ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం వెల్లంపల్లి గ్రామానికి చెందిన పెండెల శ్రావణ్ కుమార్ వారి కూతురు నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి చిరు కానుక అందజేశారు . ..

**తిరుపతి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఇనగాల**



కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ.శే. భయ్య తిరుపతి దశదిన కార్యక్రమం లో ఇనగాల వెంకట్రాంరెడ్డి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తిరుపతి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ ఆగష్టేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



మరిపెడ,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గుట్టపైన శ్రీ ఆగష్టేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి భక్తులు పలు గ్రామాల నుండి భారీగా తరలివచ్చారు. మహాశివరాత్రి పర్వదినం రోజున ఆకాశ మార్గాన దివ్యమైన ప్రకాశం దర్శనం ఇచ్చే జ్యోతి స్వరూపుడు శివగలింగేశ్వరుడు అని పూజారి ప్రసాద శర్మ కొనియాడారు.ఈ వివాహంలో పాల్గొన్న భక్తులకు మోక్షం కలుగుతుందన్నారు.ఈ కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలను రావుల శ్రీనివాసరెడ్డి,తల్లాడ రజనీకాంత్ లక్ష్మి సౌజన్య నూతన వస్త్రాలను తీసుకొచ్చారు.వారి కుటుంబ సభ్యులు, అబ్బాయిపాలెం,మరిపెడ (బంగ్లా )పుర ప్రముఖులు తదితరులు హాజరయ్యారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు



వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి27 మేజర్ న్యూస్ (సూర్య)ఉమ్మడి నల్గొండ - వరంగల్ - ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో ఇస్లామియా జూనియర్ కాలేజ్ లో ఓటింగ్ సరళిని బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి తో కలిసి పరిశీలించిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్,వరంగల్ అర్బన్ కో-అపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప సర్పంచ్ షరీఫ్ కిపితృవియోగం మృతదేహానికిపూలమాలవేసి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల్ల



నెల్లికుదురు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోనిఆలేరుగ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎండి షేక్ షరీఫ్ తండ్రి షేక్ హిమామ్ మృతి చెందగాగురువారంబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్ల యాదవ రెడ్డి మృతదేహాన్ని సందర్శించిపూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని కుటుంబానికి మనోధైర్యం నింపారు.ఆయనతోకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,ఎండి మౌలానా,గంజి గోవర్ధన్,గౌస్,రవి తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్








తరిగొప్పుల ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య)తరిగొప్పుల మండల కేంద్రంలోని బాలల పాఠశాలలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి మండల వ్యాప్తంగా 16కు మొత్తం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు ఇట్టి కార్యక్రమానికి తహసిల్దార్ నాగేశ్వర చారి ఆర్ఐ రవీందర్ అన్ని సదుపాయాలు కల్పించారు ఎలాంటి ఆవాంచనీయ సంఘటన జరగకుండా తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి పటిష్ట బందోబస్తు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పట్టపగలు చోరీ...దేహ శుద్ధి చేసిన గ్రామస్తులు

**- ఓ ఇంటి తాళం పగళగొట్టి రూ.10 వేలు,దిద్దులు అపహరణ**

**- మరిపెడ పోలీసులకు అప్పగింత**




మరిపెడ,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్(సూర్య):విలువైన కారులో వచ్చిన ఓ దొంగ మహారాజుల పట్టపగలు ఇంటి తాళం పగలగొట్టి చోరీకి యత్నించాడు.గమనించిన స్థానికులు వెంబడించి దొంగను చాకచక్యంగా పట్టుకున్నారు.దేహశుద్ధి కారును,దొంగను 100కు ఫోన్ చేసి మరిపెడ పోలీసులకు అప్పగించారు.ఈ సంఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం స్టేజితండ గ్రామ పంచాయతీ పరిధిలోని కుడియా తండాలో గురువారం పట్ట పగలు చోటు చేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం..కుడియా తండా చెందిన గుగులోతు మంగ్య ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారి పక్కనే ఉన్న తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో సహ మిర్చి తోట వద్దకు వెళ్లారు.ఓ కారులో ఒంటరిగా వచ్చిన వ్యక్తి తాళం వేసి ఉన్న ఇంటి ముందు కారును ఆపాడు.ఇంటి తాళం పగళగొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లో ఉన్న రూ.10 వేల నగదు,చెవిదిద్దులు దొంగిలించాడు.సదరు దొంగ ఇంకా ఇంట్లో విలువైన వస్తువుల కోసం వెతుకున్న క్రమంలో స్థానికులు గమనించారు.వెంటనే ఒకరికోకరు సమాచారం అందుకుని ఇంటి వద్దకు చేరుకున్నారు. స్థానికుల రాకను గమనించిన దొంగ పారిపోవడానికి ప్రయత్నించగా వెంబడించిన తండవాసులు చకచక్యంగా పట్టుకొన్నారు.దేహశుద్ధి చేసి కారు,దొంగను 100కు డయల్ చేసి మరిపెడ పోలీసులకు అప్పగించారు. కాగా చోరికి పాల్పడ్డ దొంగది ఖమ్మం జిల్లా మధిర మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన బండి గోపిగా గుర్తించారు.సదరు దొంగ ప్రయాణించిన కారులోసుమారు రూ.2 లక్షల విలువైన వెండి ఆభరణాలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు.చోరికి గురైన బాధిత వ్యక్తి గుగులోతు మంగ్య పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.ఈ విషయంపై స్థానిక పోలీసులను వివరణ కోరగా కేసు విచారణలో ఉన్నట్లు తెలిపారు.


# జన్నారెడ్డి భరత్ చంద్రరెడ్డికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

**డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్**



నెల్లికుదురు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డికిఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీఇవ్వాలనిడిసిసి ఉపాధ్యక్షులుగుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మాజీ ఎంపిటిసి పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ వేరువేరుగాప్రకటన చేస్తూ గత దశాబ్ద కాలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోకాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబం జెన్నారెడ్డి కుటుంబం అని అన్నారు.కష్టమంటూ ఎవరు తలుపు తట్టిననేనున్నా అంటూ జిల్లాలోనిప్రజలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనుఇంటికి రెప్పలా కాపాడుకుంటూ ఎన్నికలలోమహబూబాబాద్ జిల్లా పరిధిలోని ఐదుగురు ఎమ్మెల్యేలకుఅత్యధిక మెజారిటీ ఇచ్చినజన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డికిఎమ్మెల్యే కోటాలోఎమ్మెల్సీ ఇవ్వాలని ఏఐసీసీ,పిసిసి అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రిలను కోరారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్




**పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ 71 శాతం**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ 84 శాతం**

**సమయం ముగిసిన ఓటెత్తిన పట్టభద్రులు**



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఉమ్మడి కరీంనగర్, మెదక్, అదిలాబాద్, నిజామాబాద్ (పట్టభద్రులు, ఉపాధ్యాయులు) ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా ముగిసింది. 490 పోలింగ్ కేంద్రంలో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల జోనల్ ఆఫీసర్ పద్మ, నోడల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగిందన్నారు. మండల పరిధిలో పట్టభద్రుల ఎమ్మెల్సీ కి 1364 ఓట్లు ఉండగా, 967 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఇందులో పురుషులు 606, మహిళలు 361 ఉన్నారు. 71 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. మండల పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కి 53 ఓట్లు ఉండగా, 45 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఇందులో పురుషులు 38, మహిళలు 7 ఉన్నారు. 84 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ సమయం ముగిసిన పట్టభద్రులు క్యూలైన్ లో వేచి ఉండి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ఎస్ఐ లు సాయిబాబు, దివ్య ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటింగ్



పెద్దవంగర: ఫిబ్రవరి 27 (సూర్య న్యూస్)వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో జరిగిన ఎన్నికల్లో 97 శాతం ఓటింగ్ నమోదయింది. మండలంలో 34 మంది ఓటర్ల ఉండగా 33 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 05 మందిని ఎన్నికల నిర్వాహకోసం పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. ఈ సందర్భంగా సీఐ గణేష్, స్థానిక ఎస్సై క్రాంతికిరణ్ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

## ఉమ్మడి జిల్లా పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక పెయింటర్స్ ఆకలి కేక పోస్టర్ ఆవిష్కరణ



కాజీపేట ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) పెయింటర్స్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెయింటర్ ఆకలి కేక అనే పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజాపూర్ రాజు మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కార్మికుల వలన స్థానిక పెయింటర్ కార్మికులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, భవన నిర్మాణం రంగంలో ఉన్న మిగిలేర్లు బిల్డర్లు మేస్త్రీలు పెయింటింగ్ దుకాణాల యజమానులు స్థానికులకే ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మేకలు రాజేందర్, మరియు యూనియన్ సభ్యులు ఎండి షబ్బీర్, గబ్బట ఎల్లేష్, ఏనుగుల ప్రతాప్, కొండ శ్రీకాంత్, భాస్కర్, రాజు, రాహుల్, హరీష్, సాంబయ్య పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు




నెల్లికుదురు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలొ 48వ పోలింగ్ బూత్ లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై చిర్ర రమేష్ బాబు వారి సిబ్బందిభారీ బందోబస్తు మధ్యలో ప్రశాంతమైన వాతావరణం లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 45. అందులో 41 ఓట్లు పోలింగ్ కావడం జరిగింది. ఎప్పటికప్పుడు మండల తహసిల్దార్ రాజు,ఆర్ ఐ ఎం డి అబ్దుల్ రహమాన్ పోలింగ్ బూత్ ను పరిశీలిస్తూ ఓటర్లకు సౌకర్యాలు ఏర్పాట్లు చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టరు. ఎన్నికలనిర్వహణ అధికారి(ప్రెసిడింగ్ అధికారి )దంతాలపల్లి తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్ ఆధ్వర్యంలోఎన్నికలు నిర్వహించారు.వారితోఎస్సై చిర్ర రమేష్ బాబు,ఆర్ ఐ ఎండి అబ్దుల్ రహమాన్,పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్,ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలింగ్ స్టేషన్ పరిశీలించిన ఏసిపి తిరుమల్, ఎమ్మార్వో సదానందం












## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 93 శాతం

ధర్మసాగర్ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ 93% జరిగినట్లు స్థానిక ఎమ్మార్వో సదానందం తెలిపారు. ధర్మసాగర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన 26వ పోలింగ్ స్టేషన్లో 84 మంది ఓటర్లు ఉన్నారని ఆయన తెలిపారు. వీరిలోని రెండు ఓట్లు డబుల్ గా ముద్రించగా మరొక ఓటర్ చనిపోవడంతో మొత్తం 81 ఓట్లు మాత్రమే ఉన్నాయని వీటిగాను77 మంది ఉపాధ్యాయులు తమ ఓటును ఉపయోగించుకున్నారని ఆయన తెలిపారు. వీరిలో పురుషులు51మంది ఉపాధ్యాయులు కాగా, 26 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటును వినియోగించుకున్నట్లు ఎంఆర్ఓ తెలిపారు. ఓటింగ్ శాతాన్ని పోలింగ్ బూత్ లో వద్ద స్థానిక సీఐ ప్రవీణ్ కుమార్ తో కలిసి ఎసిపి తిరుమల పోలింగ్ బూత్ ను పరిశీలించి ఇలాంటి గొడవలు జరగకుండా భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. డ్యూటీలో ఉన్న పోలీస్ సిబ్బందికి ఆయన తగు సూచనలు ఇచ్చారు కాగా పోలింగ్ స్టేషన్లో తాను వచ్చిన సమయంలో ఓటర్లు ఎక్కువ మంది లేకపోవడంతో వీలైనంతవరకు ఒకేసారి ఓటర్లు వస్తే ఇబ్బందులు తలెత్తకుండా ఉండడానికి పోలీసులకు తగిన సూచనలు చేశారు.

# మృతురాలి కుటుంబానికి పది లక్షల ప్రమాద బీమా పాలసీ చెక్కును అందజేసిన తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ రవికుమార్.








కొత్తగూడ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ (సూర్య)తపాలా శాఖ అనుబంధ సంస్థ ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ గ్రూప్ యాక్సిడెంట్ కార్డు పాలసీ కింద ప్రమాద బీమా పరిహారం రూ. 10 లక్షల చెక్కును వరంగల్ పోస్టల్ సూపరిటెంట్ రవికుమార్ గురువారం రోజున బాధిత కుటుంబానికి అందజేశారు. కొత్తగూడ మండలంలోనిపోగుళ్లపల్లి, గ్రామానికి చెందిన బానోత్ తారమ్మ ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించారు. తారమ్మ ఇదివరకు పోగుళ్లపల్లి,లోని తపాలాబ్రాంచ్,కార్యాలయంలో తపాలా శాఖ తరపున టాటా గ్రూప్ యాక్సిడెంటల్ గ్యాంగ్ పాలసీ, రూ,399 రూపాయల ప్రీమియం తోటి పాలసీ ద్వారా 10 లక్షల ప్రమాద బీమా పాలసీ చేసి ఉన్నారు. ఈ పాలసీకి నామిని అయిన పాలసీదారుని భర్తకు బానోత్ సారంగం కు 10 లక్షల ప్రమాద బీమా చెక్కును తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ రవికుమార్ చేతుల మీదుగా గురువారం రోజున అందజేయడం జరిగింది. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ప్రమాదాల్లో మృత్యువాత పడితే ఆ లోటు తీర్చలేనిది అని అన్నారు. ఆ కుటుంబాల వేదన వర్ణనాతితమని కాబట్టి, 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వయస్సు గల వారికి మాత్రమే ప్రమాద బీమా చేసుకొని అవకాశం కలదు, ఆయా సంస్థలు నిర్ణయించిన, 10 లక్షల ప్రమాద బీమా పాలసీ కొరకు కట్టవలసిన ప్రీమియం లు 520, 555,549,559,557, గాను 15 లక్షల ప్రమాద బీమా కొరకు కట్టవలసిన ప్రీమియములు,755,749,799, రూపాయలు చెల్లించి, ప్రతి ఒక్కరు, ప్రమాద బీమా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ తరపున సుచందర్, తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు నర్సంపేట డి సంపత్ కుమార్ బ్రాంచ్ మేనేజర్ పి సునీత అసిస్టెంట్ మేనేజర్ మహబూబాద్ మరియు సబ్ పోస్ట్ మాస్టర్ రమేష్, వీరభద్రయ్య, అశోక్, మేల్ వర్సెస్ నర్సంపేట సబ్ డివిజన్ మరియు దుర్గం సిరీస్ కుమార్,వీరన్న,లక్ష్మీనారాయణ, బిపిఎం పూజిత, సునీల్, ప్రభాస్, నాగరాజు, బిపిఎంలు కొత్తగూడ ఉపతపాల కార్యాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు



నెల్లికుదురు ఫిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 48వ పోలింగ్ బూత్ లో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై చిర్ర రమేష్ బాబు వారి సిబ్బందిభారీ బందోబస్తు మధ్యలో ప్రశాంతమైన వాతావరణం లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. మండల కేంద్రంలో టీచర్స్ ఎమ్మెల్సీ ఓట్లు మొత్తం 45. అందులో 41 ఓట్లు పోలింగ్ కావడం జరిగింది. ఎప్పటికప్పుడు మండల తహసిల్దార్ రాజు,ఆర్ ఐ ఎం డి అబ్దుల్ రహమాన్ పోలింగ్ బూత్ ను పరిశీలిస్తూ ఓటర్లకు సౌకర్యాలు ఏర్పాట్లు చేసి ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టరు. ఎన్నికలనిర్వహణ అధికారి(ప్రెసిడింగ్ అధికారి )దంతాలపల్లి తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్ ఆధ్వర్యంలోఎన్నికలు నిర్వహించారు.వారితోఎస్సై చిర్ర రమేష్ బాబు,ఆర్ ఐ ఎండి అబ్దుల్ రహమాన్,పంచాయతీ కార్యదర్శి వేద రాజేష్,ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు




భీమదేవరపల్లి, ఫిబ్రవరి 27(మేజర్ న్యూస్ సూర్య):కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు సూచించారు. మార్చి 3 నుంచి 8 వరకు లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. కొట్టుకున్న, తిట్టుకున్న, భూ తగాదాలు, యాక్సిడెంట్ వంటి క్రిమినల్, సివిల్ కేసులు రాజీ చేసుకునేందుకు మంచి అవకాశమన్నారు. ఎవరు ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ లోక్ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9849550936, 9666916168, 7780232753, 9666187800 ఫోన్ లో సంప్రదించాలని కోరారు.

## ఇసుక రవాణా,గుడుంబా తయారీ దారూల పై కేసు నమోదు

మరిపెడ,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్(సూర్య):ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మరిపెడ మండలం చింతల గడ్డకు చెందిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ ఆంగోతు రవీందర్ (41) పై కేసు నమోదు చేసి ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకునట్లు ఎస్సై సతీష్ తెలిపారు.అలాగే నల్ల బెల్లం పట్టిక తో పానకం తయారుచేసి గుడుంబా విక్రయిస్తున్న నీలుకుర్తి గ్రామ శివారు దాస్య తండకు చెందిన ఇద్దరిపై,చిల్లంచర్ల గ్రామ శివారు చందా తండకు చెందిన ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి వారి వద్ద ఉన్న 1.50 క్వింటాల నల్ల బెల్లం, 30 కేజీల పట్టిక స్వాధీనం చేసుకొని వారి వద్ద ఉన్న 200 లీటర్ల పానకం ను ధ్వంసం చేశామన్నారు.వారి పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై సతీష్ అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారి పైన కేసు నమోదు చేసే కోర్టులో హాజరు పర్చునున్నట్లు ఎస్సై తెలిపారు.

# గుండంశివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క.







కొత్తగూడ ఫిబ్రవరి 27 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్త గూడ మండలం లోని గుండం గ్రామంలో శివరాత్రి వేడుకల సందర్భంగా గురువారంరోజునశివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర మంత్రి సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న చిన్న ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి లోకి తీసుకువస్తాం అని భక్తులకు ఇబ్బందులూలేకుండాచేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా స్వామి వారి రథోత్సవం





### గుట్ట చుట్టూ తిరిగినఎడ్ల బండ్లు, వాహనాలు

పాలకుర్తి పిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు గుట్ట చుట్టూ ఎడ్ల బండ్లు, వాహనాలు తిరిగాయి. జనగామ జిల్లా జడ్జి త్రివేణి రవీంద్ర శర్మ- సురేఖ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం స్వామివారి రథోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగింది. వాహనకారులు రథాన్ని లాగారు.రథోత్సవం సందర్భంగా జాతర ప్రాంగణం భక్త జనసందోహంతో కిక్కిరిసిపోయింది.వివిధ ప్రాం తాల నుంచి వేలాదిగా భక్తులు తరలి రావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసింది. భక్తులతో తినుబండారాలు, పలు దుకా ణాలు కిటకిటలాడాయి.ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి రమేష్, దేవగిరి అనిల్, మత్తగాజం నాగరాజ్, సునిల్, సంతోష్, శ్యామ్,వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, ఆలయ ఈవో మోహన్ బాబు, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్, సూపర్ డెంట్ వెంకటయ్య,దేవస్థాన సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది ఇలాంటి ఆవాంఛనీయ సంఘటన జరగకుండా పర్యవేక్షించారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

## వంద శాతం పోలింగ్



డోర్నకల్ ఫిబ్రవరి 27: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ పట్టణ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.పోలింగ్ బూత్ నెంబర్ 55 లో మొత్తం ఓటర్ల సంఖ్య 58 ఉండగా వంద శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల బూత్ ఇంచార్జి యాసిన్ తెలిపారు.మండలం నమోదైన ఓట్లలో మెజారిటీ ఓట్లు పులి.సరోత్తంరెడ్డి, అలుగుబెల్లి.నర్సిరెడ్డి కి అనుకూలంగా నమోదైనట్లు ప్రాధమిక సమాచారం

## పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయం

### -బిజెపి మండల అధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్




డోర్నకల్,ఫిబ్రవరి27: మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ మండల అధ్యక్షులు బానోత్ గణేష్ నాయక్ ఆశాభావం వ్యక్తంచేశారు.గురువారం పట్టణంలో బిజెపి ముఖ్య నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ 3 స్థానాల్లో విజయ ఢంకా మోగించబోతోందని తెలిపారు. ఉపాధ్యాయ,అధ్యాపక,విద్యార్థి, నిరుద్యోగవర్గాలకు అనేక హామీల మీద హామీలను గుప్పించి అమలులో పూర్తిగా వైఫల్యం చెందిన రేవంత్ రెడ్డి సర్కారుకు ఈ ఎన్నికల్లో భంగపాటు తప్పదని తెలిపారు.317 జీవో వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు తమ మద్దతు బీజేపీ అభ్యర్థులకు అందించి గెలిపించి ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర,జిల్లా, పట్టణ,మండలాల ముఖ్య నాయకులు కాపుర బోయిన సత్యనారాయణ, రెహమాన్, వ్యాస లక్ష్మీనారాయణ, బానోత్ రవి నాయక్, గూగులోత్ దేవా నాయక్, రవీందర్ నాయక్, దాసు, బిజెపి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

### కేసముద్రంలో 97.43 శాతం పోలింగ్...

కేసముద్రం,ఫిబ్రవరి 27, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండల వ్యాప్తంగా 78 మంది ఓటర్లకు గాను 76 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు.కాగా మండల వ్యాప్తంగా 97.43 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి,మండల తహసీల్దార్ దామోదర్ తెలిపారు.పోలింగ్ స్టేషన్ వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

# యన్ సి సి విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందజేసిన ఆలయ ఈవో



పాలకుర్తి పిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండల కేంద్రంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర విజయవంతం చేయడానికి విశేష కృషి చేసిన యన్ సి సి విద్యార్థులకు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించిన ఆలయ ఈవో మోహన్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు దేవగిరి రమేష్ శర్మలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఎన్ సి సి విద్యార్థుల సేవలు అమోఘమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవగిరి అనిల్ శర్మ,సూపరిండెంట్ వెంకటయ్య మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి సోమేశ్వరాలయంలో జనగామ జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు




పాలకుర్తి పిబ్రవరి 27 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని జనగామ జిల్లా జడ్జి త్రివేణి రవీందర్ శర్మ - సురేఖ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఉప ప్రధాన అర్చకులు దేవగిరి రమేష్ శర్మ వారికి ఆశీర్వచనం చేసి స్వామివారి వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు, సూపరిండెంట్ వెంకటయ్య సిబ్బంది పాల్గొన్నారు.



# సిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నాయకులు

మరిపెడ,ఫిబ్రవరి 27,మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఢిల్లీలోని వారి నివాసంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ తో పాటు ప్రముఖ కాంట్రాక్టర్ కొంపెల్లి శ్రీధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,వల్లూరి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.